RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 103 | మంగళవారం, జూలై 29, 2025, | పేజీలు -20 | వెల : 5/-

## సిరిసిల్ల నేతన్నల ఇంట్లో
# చిరు నవ్వులు

### ప్రతి నెల 25 వేల ఆదాయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి




సిరిసిల్ల నేతన్నల చేతిలో మళ్లీ చొక్కా తడిచే రోజులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిఒచిన ఇందిరా మహిళ శక్తి చీరల పథకం కారణంగా పెద్ద ఎత్తున ఆర్డర్లు రావడంతో సిరిసిల్ల నేతన్నలు ఆనందంలో మునిగిపోతున్నారు. గతంలో పని లేక ఆత్మ తెలుగు ఆకలి చావులతో మారుమోగిన సిరిసిల్ల ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలకు భారీగా ఆర్డర్లు ఇవ్వడంతో నేతన్నల ముఖాల్లో ఇప్పుడు చిరునవ్వులు కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలను ఆదుకునేందుకు ఈ పథకాన్ని ప్రారంభించిందని నేతన్నలు మెచ్చుకుంటున్నారు. ఒక్కసారి కాదు, ఏకంగా వేలాది కుటుంబాలకు ఉపాధి లభించేలా ఈ పథకం రూపుదిద్దుకుంది. సిరిసిల్ల నేతన్నలు తమ కార్మిక కళను దేశవ్యాప్తంగా చాటించే అవకాశంగా భావిస్తూ ఒక్కో కార్మికు నికి ప్రతి నెల 25000 వేల రూపాయలు ఆదాయం ప్రతి కుటుంబంలో చిరునవ్వులు చిందుతున్నాయి.ఇలాంటి ప్రభుత్వమే మాక్కావాలి అంటూ నేతన్నలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు
పరిశ్రమలు పరుగులు పెడుతున్నాయి కేవలం చీరలు మాత్రమే కాదు నేతన్నల జీవితాల్లో సిరివెలుగులు నింపాయంటూ కాంగ్రెస్ ప్రభుత్వమే మళ్లీ మళ్లీ కా వాలంటున్న సిరిసిల్ల నేతన్నలు మునుపెన్నడూ లేనంత ఉత్సాహంతో నేతన్న జీవితాల్లో వెలుగులు

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- పహల్గామ్ ఉగ్రవాదుల హతం
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం



**శ్రీనగర్,తెలంగాణ పత్రిక :** జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా

మిగతా 2లో...

# కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

- గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు.

మిగతా 2లో...

## గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల
# బకాయిలు



- వెటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం
- నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో మంత్రి తుమ్మల సమీక్ష

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

మిగతా 2లో...

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు
# నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్

మిగతా 2లో...




# ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తాత్కాలిక తీర్పును ఇచ్చింది. కేఎన్ఆర్ యూహెచ్ఎస్ కౌన్సెలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్‌లో చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించింది.

మిగతా 2లో...

## మోడీ కాదు...
# రాహుల్ కన్వర్టెడ్



- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా

మిగతా 2లో...



# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

- కార్యకర్తలతో కలిస సమావేశాలు
- జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం

మిగతా 2లో...



# బనకచర్ల పనులు చేపట్టలేదు

- రాజ్యసభలో కేంద్రం వెల్లడి

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెంటుకు వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ- రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు- తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు- పేర్కొంది.



## గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా
# నిర్ణయాలు

- అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు
- గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** గిరిజన సలహా మండలి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశం ద్వారా ఆయా లక్ష్యాలను సాధించడం ద్వారా గిరిజనులకు న్యాయం చేసే అవకాశం దక్కిందని అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో సోమవారం 7వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. రాజ్యాంగబద్ధమైన ఈ సలహా మండలిలో 16 అజెండా అంశాలతో పాటు- పలు అదనపు అజెండా అంశాల మీద చర్చ జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అందరు గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు,

మిగతా 2లో...



## విలువల రాజకీయాలకు ఆద్యుడు
# జైపాల్ రెడ్డి

- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ నివాళి
- నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు

వివరాలు 3లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్

ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు- చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

రైతు లు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా

ఎమ్మెల్యేలు, -టైకార్, జేసీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈసమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన సలహా మండలి సభ్యులు చర్చించి సలహాలిచ్చిన అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు ఇంకా కొత్త అజెండాలు ఇస్తే వాటిని తర్వాత వచ్చే గిరిజన సలహా మండలి అజెండా అంశాలుగా చేరుస్తామన్నారు. ఈ రోజు చర్చించిన అంశాలు కొన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రధానమంత్రి సమయం తీసుకొని కలుస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గిరిజనులందరికీ అవసరాన్నిబట్టి కేటాయింపులు జరగాలని, ప్రత్యేకించి ఆదిమవాసులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని, ఐటీడీఏలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప సభాపతి రామచంద్రు నాయక్, ఎంపీలు గొడం నగేశ్, బలరాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, అదనపు సంచాలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.

## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు. ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది. ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు.

## ఆపరేషన్ సిందూర్ భారత్

సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు.

## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

**తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం**

**వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ నివాళి**

**నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు**



**హైదరాబాద్,జులై28:** తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు. స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.




## ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై

జూలై 30వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగియనుండటంతో హైకోర్టు ఈ కీలక తీర్పు నిచ్చింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. కాగా, జూలై 15వ తేదీన విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్,జులై28:** గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.

## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

**కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు**

**కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరాష్ నిరసన**



**సంగారెడ్డి,జూలై28:** సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
మంగళవారం, జూలై 29, 2025
కరీంనగర్



## మహిళల సౌభాగ్యానికి ప్రతీక శ్రావణమాసం
## అర్చకుడు మనోజ్ దేశ్ పాండే




**వాంకిడి జూలై 28 (తెలంగాణ పత్రిక):-** శ్రావణమాసం మహిళలసౌభాగ్యానికి ప్రతీక అని,ఈ మాసంలో నాగుల పంచమి, వరలక్ష్మీ వ్రతం, రాఖీ పూర్ణిమ, సంకట హర చతుర్థి, శ్రీ కృష్ణాష్టమి ,పొలాల అమావాస్య,గౌరీ వ్రతం, వినాయక చవితి పండుగలు జరుపుకుంటారని ఆయన తెలిపారు .భక్తులుఈ మాసంలో సోమవారం, శుక్రవారం ఉపవాసం ఉంటే ఎంతో మంచిదని, భక్తి శ్రద్ధలతో ముక్కోటి దేవి, దేవతలను ఆరాధించి కోలుస్తే , కొంగు బ ంగారమై భక్తులకు దేవుళ్ళు కరుణిస్తారని అర్చకులు సూచించారు.

## మాజీ ఎంపీ సోయం బాపురావు కి ఘనంగా సన్మానం

- ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం కోటేష్




**తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ –జులై 28 :–**రాజ్ గోండ్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎస్ టి యూ భవన్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, . సోయం బాపురావ్ కి ఘనంగా సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం. కోటేష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై గల మెత్తి అహర్నిశలు కష్టప డుతూ.. .విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉండాలని, జీవో 49 తాత్కాలికంగా ముఖ్యమంత్రి కి వివరించి రద్దు చేపించిన సోయం. బాపూరావు కి రాష్ట్ర అధ్యక్షుడు పదవి ఇవ్వడం బాగుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల.చంటి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని వారిని శాలువాతో సన్మానించారు.

## నర్ర సాయిలు వారి అనుచరులను వెంటనే రిమాండ్ చేయాలి

- జ్యోతి కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి
- దళిత సంఘాల డిమాండ్




**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 28 :** బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తా కూడలిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా మాల మహానాడు సంఘం డివిజన్ అధ్యక్షులు మల్లూరి సాయిలు మాట్లాడుతూ.... బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతికి నర్ర సాయిలుకు న్యాయం చేయాలని, జ్యోతి వారి కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జ్యోతి పై దాడి చేసిన నర్ర సాయిలు వారి అనుచరులను వెంటనే రిమాండ్ చేయాలన్నారు. అమ్మాయికి ఆమె కొడుకుకు తగిన న్యాయం జరిగేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వారిని రిమాండ్ చెయ్యని లేనియెడల డివిజన్ వారిగా జిల్లాల వారీగా రస్తారోకోలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నసురలాబాద్ మండల అధ్యక్షులు బాల సాయిలు, బీర్కూర్ మాల సంఘం నాయకులు కోరిమె రఘు, సంగేమ్ బాబయ్యా, అడ్ల విశాల్, పిడుగు బస్వంత్, మేడే శ్రీకాంత్ మెంటే శంకర్, నల్లజెరు బాలరాజ్, గైని శివ, పిడుగు వినోద్,మేడే ప్రవీణ్, పిడుగు సాయి,నల్లజెరు నవీన్, నల్లజెరు సాయిబాబా,ముడ లక్ష్మణ్,పాడిదేపు గోపి, నల్లజెరు శివకుమార్, నల్లజెరు బాలయ్య, నల్లజెరు జ్యోతి, సంగేమ్ శ్రీకాంత్, సంగేమ్ నవీన్ లు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ స్టిక్కర్లు బండ్లకు

- శ్రావణ అన్నదాన కార్యక్రమం పురస్కరించుకొని కంకోల్





**తెలంగాణ పత్రిక జూలై 28 కంకోల్ :** గ్రామంలో సామూహిక బసవేశ్వర ప్రార్థన చేసి హనుమాన్ మందిరం దగ్గర జైశ్రీరామ్ స్టిక్కర్లు బండ్లకు వేయడం జరిగినది హనుమాన్ మందిర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అదేవిధంగా ఈ శనివారం నుండి హనుమాన్ చాలీసా పారాయణం చేస్తామని గ్రామస్తులు చెప్పారు ప్రతి ఇంటిపై హనుమంతుని బొమ్మతో ధర్మ ధ్వజం ఇంటింటికి కడుతున్నామని చెప్పారు ప్రతి గ్రామంలో కూడా ఇలా ఒక కార్యకర్త ముందుకు వచ్చి ప్రతి ఇంటిపై ధర్మధజం కడితే హిందువుల ఐక్యత పెరిగినట్టు తెలుస్తుందని శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు పాల్గొని చెప్పడం జరిగినది కార్యక్రమానికి జహీరాబాద్ మండల శివశక్తి అధ్యక్షులు ఎం పల్లి సంగమేశ్వర్ మరియు పూజారి స్వామి గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు మహిళలు పాల్గొనడం జరిగినది

## రాజన్న ఆలయంలో శ్రావణమాసం ఏపెక్ట్ పెరిగిన భక్తుల రద్దీ



**వేములవాడ జూలై 28 తెలంగాణ దినపత్రిక :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం మెదటి సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు తీర్చుకున్నారు. పరివార దేవతలను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రాధ భాయ్ ఆలయ సిబ్బంది పర్యవేక్షణ చేశారు. దాదాపు మధ్యాహ్నం వరకు 21 వేలకు పైగా మంది స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు

# నీల కంటేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

- శ్రావణ తొలి సోమవార శోభ
- బారులు తీరి ప్రత్యేక పూజలు





**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :**శ్రావణం శివునికి ప్రీతి పాత్రం.. ఇందూరు కంఠాభరణం గా విరాజిల్లే నీల కంటేశ్వరాలాయంలో శ్రావణ మాస తొలి సోమవారం సందర్భంగా శోభాయమానంగా మారింది.. భక్తులు తెల్లవారు జాము నుంచే బారులు తీరి పరమేశ్వరుడిని దర్శించుకున్నారు.. శ్రావణంలో వచ్చిన తొలి సోమవారం కావడంతో ఉపవాసాలు ఉండే భక్తులు అంతా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మహాదేవునికి ఇష్టమైన బిల్వ పత్రం ఆకులు శివుడు విఘ్నేశ్వరుడు సుబ్రమణ్య స్వామి నందీశ్వరులకు సమర్పించారు.. ఆవు పాలతో పాలాభిషేకం చేశారు.. ధ్యాన మందిరంలో మొక్కులు సమర్పించుకున్నారు.. నాగదేవత వద్ద పువ్వులు పండ్లు పెట్టి మొక్కులు చెల్లించారు.. ఆలయంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. కోనేరు వద్ద ఉన్న గోశాలలో అనేక మంది భక్తులు ఆవులకు పండ్లు పెట్టారు.. ప్రతి సోమవారం నిజామాబాద్ నీల కంఠశ్వర ఆలయంలో నిత్యాన్నదానం జరుగుతుంది.. భక్తులు నిత్యాన్నదానం కోసం విరా ళాలు అందిస్తున్నారు.. తొలి సోమవారం కావడంతో భారీగా వచ్చిన భక్తులు అందరికీ అన్నదానం చేశారు.. ఆలయం భక్తులతో కిట కిట లాడింది.. ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణలతో ఇందూరు నీల కంఠశ్వర్ ఆలయం మార్మోగిపోయింది...

## తండ్రిని కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి కర్మల నిమత్తం 3000 వేల రూపాయలు. 25 కేజీలా బియ్యం ఆర్థిక సహాయం



**వెంకటాపురం (తెలంగాణ పత్రిక )) జులై 28 :** మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్వర్యంలోఅనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన రేగా బక్కయ్య 48 సంవత్సరాలు గత ఎనిమిది రోజుల క్రితం చనిపోవడం జరిగింది. అతనికి భార్య. పార్వతి ఇద్దరు కుమారులు ఉన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో జరిగింది వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు. 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేసి. అనాధలైన కుటుంబానికి అండగా నిలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, గుమ్మేళ్ల పురుషోత్తం.పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సందీప్, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్. చీడెం రుషీశ్వరరావు. బంద సాంబం. బంద శ్రీకాంత్. మంచర్ల నరేష్. సోలం లక్ష్మయ్య.మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## అక్రమ కల్తీ మద్యం తయారు చేసి, అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**కోదాడ : జూలై 28 :**విచ్చల విడిగా పెరిగిన బెల్టుషాపులను, గంజాయి అక్రమ రవాణాను అరీ కట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోదాడ పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా కోదాడ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ.ఇటీవల హుజూర్‌నగర్ నియోజకవర్గం రామాపురంలో పట్టుబడిన అక్రమ కల్తీ మద్యం కోదాడలో పలు వైన్స్ షాపులలో విక్రయించారని, వాటిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇంతవరకు ఆ వైన్స్ షాపుల లైసెన్సులు రద్దు చేయకుండా, వైన్స్ షాప్ లైసెన్సు దారులపై ఎటువంటి కేసు పెట్టకుండా వదిలేశారని ఆయన విమర్శించారు. అంతేకాక కోదాడ పట్టణంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయని, ఏసందు చూసినా, గుడి, బడి, మసీదు, చర్చ్ అనేది తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్టు షాపులు నడుపుతూ అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా 24 గంటలు అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని ఆయన అన్నారు. అంతేకాక ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టణంలో యువతకు అమ్ముతున్నారని అట్టి గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రామాపురంలో పట్టుబడిన అక్రమ కల్తీ మద్యం తయారీ వెనుక ఉన్న పెద్ద హస్తాలు ఎవరివో వారిపై కూడా పీడీ యాక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించి అధికారులు తగిన చర్యలు తీసుకోకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, సంపెట ఉపేందర్ గౌడ్, జానీఆర్ట్స్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరీఫ్, షేక్ అబ్దుల్ అలీమ్, షేక్ నిస్సార్, షేక్ బడేమియా, కర్ల నరసయ్య, గంధం శ్రీను, కలకొండ వెంకటనారాయణ, కుడుముల సైదులు, షేక్ నాగుల్ మీరా, షేక్ ఖాజా, షేక్ ఆసిఫ్, గొర్రెముచ్చు రవికుమార్, చీమ సోమేష్, ముప్వ గోపాలకృష్ణ యాదవ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసినా సస్పెన్షన్ తిప్పలు తప్పకపోయిన సబ్ రిజిస్ట్రార్

- కొత్తపల్లి హవెలి సర్వే నం. 272/14

రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై చర్య





**తెలంగాణ పత్రిక గంగాధర జులై 28:** ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై దర్యాప్తులో భాగంగా గంగాధర సబ్ రిజిస్ట్రార్ ఆఫ్జల్ నూర్ ఖాన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి హవెలిలో సర్వే నంబర్ 272/14కి సంబంధించిన భూమిపై గతంలో తొమ్మిది రిజిస్ట్రేషన్లు జరిగినట్టు అధికార విచారణలో తేలింది.అయితే, ఆఫ్జల్ నూర్ ఖాన్ ఈ రిజిస్ట్రేషన్లను స్వయంగా గుర్తించి, సంబంధిత క్రయ విక్రయ దారులను పిలిపించి డాక్యుమెంట్లను రద్దు చేసినప్పటికీ, అధికార విరుద్ధ చర్యల కారణంగా ఆయనపై చర్యలు తీసుకున్నారు. ఈ భూమి గవర్నమెంట్ భూమి పరిధిలోకి వస్తుందన్న కారణంతో ఈ వ్యవహారాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ స్టాంపులశాఖ ఐజీ ఆదేశాలతో కరీంనగర్ డీఐజీ ఎం. రవీందర్ సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేశారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫ్జల్ నూర్ ఖాన్ భూమి రిజిస్ట్రేషన్లను రద్దు చేసినప్పటికీ, రిజిస్ట్రేషన్ సమయంలో నిబంధనల ఉల్లంఘన జరిగిందన్న కారణంతో అధికారుల చర్యలు ప్రాధాన్యత పొందినట్టు తెలుస్తోంది.

## నూతన ప్రెస్ క్లబ్ కార్య వర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 28 :**జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారీ,కోశాధికారి సిరిసిల్ల వేణు మరియు కార్యవర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజల సమస్యలను ప్రతిపక్ష పార్టీ లు ఎత్తి చూపుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా పత్రికల్లో, మీడియా ద్వారా తెలుపుతున్న మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నాము.ఎవరికీ భయపడకుండా ఎవరు తప్పు చేసిన అధికార పక్షామైన, ప్రతిపక్షమైన వార్తలు ప్రచురించడం కోరుట్ల నియోజకవర్గం లో ప్రెస్ వారికి దాదాపు అందరికి ఇంటి నివాస స్థలాలు, ఇండ్లు ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని పేర్కొన్నారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ ప్రజలను,ప్రభుత్వాన్ని వార్తల ద్వారా చైతన్యవంతం చేసేది జర్నలిస్టులు మాత్రమే అని అధికార పార్టీ చేసే తప్పు ఒప్పులను ప్రజలు,ప్రతి పక్ష పార్టీలు లెవెనేత్తే సమస్యలను ఎల్లవేళలా ప్రపంచానికి తెలుసేలా చేరవేస్తున్న జర్నలిస్టులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాము. జర్నలిస్ట్ ల సమస్యల పట్ల బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని,ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన మీడియా ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా వార్తలు అందజేయడం వల్లనే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలకు సోకుతున్న వేరు కుళ్ళు తెగుళ్లు

- సలహాలు సూచనలు అందించిన వ్యవసాయ అధికారి ప్రణీత



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 28) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో లక్ష్మణ్, తో గాజుల రాజు, వేసిన ప్రత్తి పంటను పరిశీలించడం జరిగింది. అట్టి చేనులో వేరు కుళ్ళు తెగులు గమనించడం జరిగింది. అర్థాంతరంగా మొక్క ఎండిపోయి, గుంపులు గుంపులుగా మొక్కలు పై నుండి కిందికి వాడిపోయి వేలడుతూ ఉంటాయి. భూమిలో ఉండే శిలీంద్రం ద్వారా ఈ తెగులు ఆశిస్తుంది.భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఈ తెగులు పైరు అన్ని దశల్లో కనపడుతుంది. దీని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెండేజిం 1 గ్రాము లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదల్ల చుట్టూ నేలపై పోయాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. ఏ పంట లో నైన డి ఎ పి లేదా కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదు, కేవలం అదుగు మందుగా మాత్రమే వాడాలి. పత్తి విత్తిన 20, 40, 60, 80 రోజుల్లో పై పాటుగా 25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ని వేసుకోవాలి. వరి పంటలో ఎకరానికి 90 కిలోల యూరియా , ,50 కిలోల 20-20-0-13 , 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అవసరం పడుతుంది. 20-20-0-13 పూర్తిగా అడుగు ముందు గానే వేసుకోవాలి, యూరియా ని 3 దఫలలో 30 కిలోల చొప్పున నాటు సమయంలో, దుబ్బు చేసే పుడు, చిరుకంకి( అంకురం) దశలోనూ, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ని 2 దఫాలలో నాటు చేసేప్పుడు, చిరు కంకి దశలోనూ వేసుకోవాలి.యూరియా ని అధికంగా వాడడం వల్ల చీడ పీడల ఉధృతి పెరగ డమే కాకుండా నేల ఆరోగ్యం దెబ్బతిని పర్యావరణ కాలుష్యము పెరుగుతుంది. కావున రైతులు అవసరమైన మేర మాత్రమే రసాయన ఎరువులను వాడవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# సీఎం పై అభిమానం రేవంత్ రెడ్డి పేరుతో వరి నాటు ప్రదర్శన

- జగిత్యాల జిల్లాలో పొలంలో శోభారాణి వినూత్న ప్రదర్శన

**పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) జూలై 28 :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని పొలంలో వరి నారు తో చాటి చెప్పి అందరికి ఆదర్శంగా నిలిచారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి.ప్రతి సారి తన పొలంలో కాంగ్రెస్ నేతలైన సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి పేర్లను పొలంలో తానే స్వయంగా వరి నారుతో రాస్తూ కాంగ్రెస్ పార్టీలోని నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకుంటున్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి మాజీ సర్పంచ్,పెగడపల్లి మాజీ జడ్పిటీసి,రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి



సోమవారం వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తుండగా తన ఆలోచనకు పదునుపెట్టి ప్రతి యేడు లాగానే ఈ సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి సీఎం అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తెలంగాణలో ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా పిదప మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,నూతన ఉద్యోగాల నియామకాలు,రైతులకు 2 లక్షల రుణమాఫీ,500 లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న సీఎంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేయడానికే తాను పొలంలో రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించానని శోభారాణి తెలిపారు.శోభారాణిని కాంగ్రెస్ శ్రేణులతో పాటు,ప్రజలు నేటిజన్లు అభినందించారు.

# పత్తి పంటలకు సోకుతున్న వేరు కుళ్ళు తెగుళ్లు

- సలహాలు సూచనలు అందించిన వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి

**సారంగాపూర్/బీర్పూర్ మండలం(తెలంగాణ పత్రిక, జులై, 28):** జగిత్యాల జిల్లా సారంగాపూర్,బీర్పూర్ మండలాల్లోనీ గ్రామలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి, ఏఈవో లతో ప్రత్తి పంటను పరిశీలించడం జరిగింది. అట్టి చేనులో వేరు కుళ్ళు తెగులు గమనించడం జరిగింది. అర్థాంతరంగా మొక్క ఎండిపోయి, గుంపులు గుంపులుగా మొక్కలు పై నుండి కిందికి వాడిపోయి వేలడుతూ ఉంటాయి. భూమిలో ఉండే శిలీంద్రం ద్వారా ఈ తెగులు ఆశిస్తుంది.భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఈ తెగులు పైరు అన్ని దశల్లో కనపడుతుంది. దీని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెండేజిం 1 గ్రాము లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదల్ల చుట్టూ నేలపై పోయాలి. సిఫారసు మేరకు



పొటాష్ ఎరువులను తప్పక వాడాలి.ఏ పంట లో నైన డి ఎ పి లేదా కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదు, కేవలం అడుగు మందుగా మాత్రమే వాడాలి. పత్తి విత్తిన 20, 40, 60, 80 రోజుల్లో పై పాటుగా 25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ని వేసుకోవాలి. వరి పంటలో ఎకరానికి 90 కిలోల యూరియా , ,50 కిలోల 20-20-0-13 , 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అవసరం పడుతుంది. 20-20-0-13 పూర్తిగా అడుగు ముందు గానే వేసుకోవాలి, యూరియా ని 3 దఫలలో 30 కిలోల చొప్పున నాటు సమయంలో, దుబ్బు చేసేప్పుడు, చిరుకంకి( అంకురం) దశలోనూ, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ని 2 దఫాలలో నాటు చేసేప్పుడు, చిరు కంకి దశలోనూ వేసుకోవాలి.యూరియా ని అధికంగా వాడడం వల్ల చీడ పీడల ఉధృతి పెరగడమే కాకుండా నేల ఆరోగ్యం దెబ్బతిని పర్యావరణ కాలుష్యము పెరుగుతుంది. కావున రైతులు అవసరమైన మేర మాత్రమే రసాయన ఎరువులను వాడవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# రేషన్ కార్డు కల కాంగ్రెస్ నెరవేర్చింది

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వెల్లడి

**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** 13 ఏళ్ల తర్వాత పేదవారి రేషన్ కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు.. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని చెప్పారు.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను నిజామాబాద్ రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ అంకిత్ లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని ఆక్షేపించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్డులు అందిస్తోందని గుర్తు చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, దరఖాస్తులు చేసుకోవాలని, కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరో 84,232 మంది సభ్యుల పేర్లను కొత్తగా రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని నార్త్, సౌత్ మండలాల పరిధిలోని 3174 కుటుంబాలకు కొత్త కార్డులు, 16,687 మంది సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ.7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో









అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ బీజేపీ పాలిత రాష్ట్రాలు సహా దేశంలోనే మరెక్కడా లేదని, కేవలం తెలంగాణలో అమలవుతోందని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఇంకనూ దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని, అర్హత కలిగిన కుటుంబాలకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీల ప్రమాణ స్వీకారం

- హాజరైన ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ

**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ నగరంలోని పలు ఆలయాలకు నూతనంగా నియామకం అయిన కమిటీలు ప్రమాణ స్వీకారం చేశాయి.. శంభుని గుడి ఆలయ కమిటీ, జెండా బాలాజీ ఆలయ కమిటీ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు నిజామాబాద్ పట్టణ కేంద్రంలోనీపలు దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.. శ్రీ జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా లవంగ ప్రమోద్ కుమార్, డైరెక్టర్లుగా పాలకొండ నర్సింగరావు, సిరిపురం కిరణ్ కుమార్, వేముల దేవిదాస్, మంత లక్ష్మణ్, పవర్ విజయ, కోరవ రాజ్ కుమార్, శంభుని గుడి ఆలయ కమిటీ చైర్మన్గా బింగి మధు, డైరెక్టర్లుగా,గాజుల కిషోర్,గాండ్ల సంతోష్ కుమార్, కమల్ కిషోర్ దయ్మా ,మామిడి శేఖర్ ,ఉప్పల రమేష్,గోపు రేఖ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గా బొత్కం గంగా కిషన్, డైరెక్టర్లుగా శ్రీ రాం రమేష్ ,గాదె ప్రవీణ్ కుమార్, బాణాల శివ లింగం, కోత్తే శాంతా బాయ్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ జెండా బాలాజీ, శంభుని గుడి, శ్రీ సంతోషిమాత సాయిబాబాఆలయాలు చాలా పురాతన మైనవి మరియు మహిమలు గలవని అన్నారు.. ఆలయల అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన అమ్మవారూ మరియు స్వామివార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి



చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని సూచించారు. స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.. ఆయా ఆలయాల అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనల మోహన్ రెడ్డి ,గ్రంధాలయ చైర్మన్ రాజి రెడ్డి , ను చైర్మన్ కేశ వేణు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## సీఈఓ మధుకర్ నాయక్ కు కృతజ్ఞతలు జంపన ప్రతాప్





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 28తెలంగాణ పత్రిక :** కాలనీల పార్కు లో ఓపెన్ జిమ్ ఏర్పాటు వల్ల సీనియర్ సిటిజెన్,యువత ఆరోగ్య సంరక్షణకు విశేషంగా ఉపయోగ పడుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.న్యూ బోయినపల్లి సంచారపూరి కాలనీ లోని పార్కు లో బోర్డు నిధులు వెచ్చించి ఓపెన్ జిమ్ ఏర్పాటు లో భాగంగా వివిధ వ్యాయమ పరికరాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఇటీవల కాలనివాసుల సమావేశానికి సీఈఓ మధుకర్ నాయక్ హాజరు కాగా కాలనీవాసుల అభ్యర్తన మేరకు సీఈఓ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీచ్చారని ఇచ్చిన హామీ మేరకు నేడు జిమ్ పరికరాలను ఏర్పాటు చేసారన్నారు.ఈ రోజు జంపన ప్రతాప్ వాటిని పరిశీలించారు.కాలనీవాసుల అభ్యర్తన మెరకు ఫెన్సింగ్ త్వరలో ఏర్పాటు చేస్తామని, మొరం మట్టి కూడా వేయిస్తామన్నారు.
నెల రోజుల్లో కమ్యూనిటీ హాల్ నిర్మిం చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆదేవిధంగా సీఈఓ మధుకర్ నాయక్ దృష్టి సారించి బోయి నపల్లి ప్లే గ్రౌండ్ లో కూడా పేద క్రీడాకారుల కోసం జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాలనీ కోరా రు.ఈ కార్యక్రమంలోనరేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,జేమ్స్,రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాద వ్,మధు,సులేమాన్, బచ్చన రాజు,బండి శ్రీనివాస్,కరణ్ సింగ్, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ఎర్రబోడలో ఫ్రిడ్జ్ షాక్ కొట్టి మహిళ మృతి

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 28 తెలంగాణ పత్రిక :** ఫ్రిడ్జ్ డోర్ ఓపెన్ చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి ఓ మహిళ మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎర్రబోడలో సోమవారం నాడు ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ ఎర్రబాడులో నివాసం ఉంటున్న బల్లి లావణ్య(35) ఉదయం ఇంట్లో ఫ్రిడ్జ్ డోర్ ఓపెన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. పక్కనే ఉన్న లావణ్య కూతురు తల్లిని కాపాడే క్రమంలో కరెంట్ షాక్ తనకు కూడ తగిలింది. అపస్మారక స్థితికి చేరుకున్న లావణ్యను అత్తాపూర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లావణ్య భర్త నాలుగేళ్ల క్రితం చనిపోయాడు. మృతురాలికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఫ్రిజ్ను గమనించగా దానికి కరెంట్ తీగ తగిలి ఉంది. దాని కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్మికుల సమస్యల పై ఏఐటీయూసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశీ యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాభీర్ అలీ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులకు సరైన సమయంలో జీతాలు అందటం లేదని, నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు, బ్యాంకు అధికారులకు సమన్వయ లోపం ఏర్పడి మున్సిపల్ కార్మికులు ఇబ్బందిపడుతున్నారని సకాలంలో కార్మికులకు జీతాలు చెలించాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్ లో పని చేసే పేద,
ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు అవసరమైన సేఫ్టీ కిట్లు అందరికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వామి, వి.శ్రీనివాస్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కనీస అవసరాలను కల్పించండి



**రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 28,తెలంగాణ పత్రిక :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) శంషాబాద్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ బర్ల శ్రీకాంత్ రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీలో బాలుర బాలికల సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. వసతి గృహంలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోకున్నారు.మరుగు దొడ్ల సమస్య, త్రాగునీటి సమస్య ఏమైనా ఉంటే తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. కనీస అవసరాలను పొందడం విద్యార్థుల హక్కు అని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు . హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులు ఏబివిపి నాయకుడు బర్ల శ్రీకాంత్ కు తెలియజేయగా వార్డెన్ తో మాట్లాడి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అఖిల్, తిరుపతి, జై కుమార్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- ప్రజావాణి ఫిర్యాదులు 93

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 28 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను ఆర్డీఓ లతో కలిసి అదనపు కలెక్టర్ బిఎస్ లత స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 93 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల,కోరుట్ల ఆర్డీఓలు మధుసూధన్, జివాకర్ రెడ్డి,డిఆర్డిఒ రఘువరన్, డిపిఒ మధన్ మోహన్,వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధ్యాయ ఉద్యోగ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు మెమోరండం సమర్పణ



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 28:** చిన్నంబావి మండలం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుపిఎస్) పిలుపు మేరకు ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చిన్నంబావి మండల తహసిల్దార్ శ్రీ కె.శ్రీనివాసులుకి మెమోరాండం సమర్పించిన టిఎస్ యుటిఎఫ్ చిన్నంబావి మండల కమిటీ. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భోగరాజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె.శివశంకర్, కోశాధికారి డి.బాలరాజు, యాదయ్య, నాగయ్య, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివానిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమని, పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్సీపీ పార్టీ ముఖ్య కేడర్ తో సదస్సు



**సత్తుపల్లి, జులై 28 (తెలంగాణ పత్రిక) :** ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎలక్షన్ల గురించి ఎన్సీపీ పార్టీ మోటివేషన్ సదస్సు నిర్వహించాలని ఢిల్లీ జాతీయ కార్యాలయం నుండి పి ఆర్ ఓ ప్రశాంత్ కుమార్ ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. దాన్లో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రేపు ఐదు జిల్లాల ఎన్సీపీ పార్టీ ముఖ్య కేడర్ తో సదస్సు నిర్వహించడం జరుగుతుంది . ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్చార్జి మద్దిశెట్టి సామేలు హాజరవుతున్నారు కాబట్టి ఎన్సీపీ పార్టీ యూత్ విభాగం మహిళా విభాగం మీడియా విభాగం అన్ని విభాగాలకు సంబంధించినటువంటి ముఖ్యకాడరు మండలానికి 20 మంది ముఖ్యులు చొప్పున రేపు ఉదయం జరిగే సదస్సుకు హాజరవ్వాలని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఎన్సీపీ పార్టీ మీడియా కన్వీనర్ చేని శివశంకర్ పిలుపునిచ్చారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి, జులై 28 (తెలంగాణ పత్రిక) :** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం పెనుబల్లి, సత్తుపల్లి మండలాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. పెనుబల్లి మండలం కారాయి గూడెం కాంగ్రెస్ నాయకులు దూదిపాల్ల రాంబాబు కి ఇటీవల గుండె కు సంబందించిన చికిత్స అనంతరం వారిని సత్తుపల్లి గుడిపాడు రోడ్ లోని వారి నివాసం లో కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. సత్తుపల్లి పట్టణం,జలగం నగర్ లో సింగపోగు వెంకటేశ్వర్లు సతీమణి వీరకుమారి అనారోగ్యం కారణంగా వారిని, వారి కుమారులు సింగ పోగు మణి, శేఖర్, నరేష్ లనుకలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహరావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, జలగం నగర్, గుడిపాడు రోడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, సత్తుపల్లి మండల, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాకర్లపల్లి ప్రజలు పాల్గొన్నారు.

## కేటీపీస్ రిటైర్డ్ ఉద్యోగి కుమ్మరికుంట్ల కోటేశ్వరరావు దశదిన కర్మల్లో పాల్గొన్న

■ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జులై 28 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కే ఎస్ పి రోడ్డు నివాసి కుమ్మరికుంట్ల కోటేశ్వరరావు, ఇటీవల మరణించారు. ఆదివారం ఆయన దశదినకర్మల సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న నాయకులు పైడిపల్లి మహేష్ ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్ నియామకాలలో యస్.సి.వర్గీకరణ అమలుజేసీ,మాదిగలకు 9% రిజర్వేషన్ అమలు చేయాలి

■ డిమాండ్ చేసిన. మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ,మోదుగు జోగారావు



**కొత్తగూడెం ఆర్ సి జులై 28 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యయంలో గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కలెక్టర్ ను కలిసి,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి సర్వేయర్ నియామకాలలో యస్.సి.వర్గీకరణ అమలుజేస్తూ,మాదిగలకు 9% రిజర్వేషన్ కలిపిలించాలని వినతిపత్రం అందజేస్తు, మాదిగలకు, ఉపకులాలకు న్యాయం చేయాలని కోరిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు.

# ఆగని టిన్నర్ ఆయిల్ దందా





**తల్లాడ(తెలంగాణపత్రిక)జూలై28 :** చోరీకి పాల్పడుతున్న రాజస్థానీయులు వారికి సహాయ సహకారాలు అందిస్తున్న తల్లాడకు చెందిన వ్యక్తులు ఆయిల్ ట్యాంకర్ నుంచి డ్రమ్ములకు తీస్తున్న టిన్నర్ గత కొంతకాలం నుంచి తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ సమీపంలో దాబాలో ఈ దందా జరుగుతుంది ట్యాంకర్ల నుంచి వచ్చిన టిన్నర్ ను కొందరు వ్యక్తులు డ్రమ్ములలో తీసి హైదరాబాదులో అమ్మకాలు జరపటం జరుగుతుంది ఈ దందా శనివారం టాస్క్ ఫోర్స్ అధికారులు దీనిపై నిగా ఉంచడం వలన అసలు విషయం బయటకు వచ్చింది దీనిపై తల్లాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు ఆయిల్ డ్రమ్ములను తరలిస్తున్న వెహికల్ను సీజ్ చేశారు ఇదిలా ఉండగా ఎన్టీఆర్ నగర్ కాలనీ సమీపంలో ప్లాస్టిక్ పరిశ్రమ అడ్డగా మార్చి అదే తంతుగా టిన్నర్ దొంగతనం జరగడం. దీనికి వత్తాసుగా కొందరు తల్లాడ మండలం కు చెందిన వ్యక్తులు పాత్ర ఉండటం విశేషం లిక్విడ్ చోరీకి పాల్పడుతున్న విషయాలపై తల్లాడ స్థానిక ఎస్ఐ వెంకటకృష్ణ ఆరా తీస్తున్నారు ఈరోజు ప్లాస్టిక్ పరిశ్రమ నందు 200 లీటర్ల టిన్నర్ లభ్యం కావడంతో దీని వెనుక ఎవరి హస్తం ఉందో తెలియాలని స్థానిక మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు దీనిపై త్వరగా సిబ్బంది స్పందించి తగు చర్య తీసుకోగలరు

# రైతులకు వ్యవసాయ అధికారి మార్గదర్శకాలు

■ గూడూరు వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ... వాతావరణ ఆధారిత వ్యవసాయ పాలు సలహాలు రైతులకు ఇచ్చారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకూ త్వరగా పొలం మడుల నుండి తీయవలెను. రానున్న రెండు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, పంట పొలాలల్లో పురుగు, కలుపు మందుల పిచికారీ, పై పాటు ఎరువులను అంధించటం, పంట పెట్టుకోవడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. భారీ వర్షాల సూచన ఉన్నందున మురుగు నీటి కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. ఉరుములు, మెరుపులతో కూడిన అధిక వర్ష సూచనలు ఉన్నందున, రైతులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అదేవిధంగా రైతులు చెట్ల కింద నిలబడరాదు. మేకలు, గొర్రెలు, పశువులను కూడా చెట్ల కింద ఉంచరాదని ఆదేశించారు. ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకున్న రైతులు, పచ్చిరొట్టు పంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవడం ప్రారంభించుకోవాలి. దమ్ము చేసుకున్న సమయంలో ఒక 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ వేసినట్టయితే, అది తొందరగా కుల్లడానికి అవకాశం ఉంటుందని రైతు సోదరులు గమనించాలని సూచించారు. వరి నీటి ముంపు గురి అయిన నారు మడులు, వరి పొలాల నుండి మురుగు నీటిని వెంటనే తీసివేయాలి. వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటి వరకు నారు వేసుకొని రైతాంగం, ఇప్పుడు కురిసిన వర్షాలను సద్విని వినియోగం చేసుకొని, పొలాలను దమ్ము చేసి నేరుగా వరి వెదజల్లే పద్ధతిలో గాని, లేదా డ్రం సీడర్ ద్వారా వరి పంటను నేరుగా విత్తె పద్ధతిలో వరిని వేయవలెనని అన్నారు. దీని ద్వారా 10 నుంచి 15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది. అంతేకాకుండా 12 కిలోల విత్తనం ఎకరానికి సరిపోతుంది. నేరుగా విత్తె పద్ధతిలో స్వల్ప కాలిక సన్నగింజ రకాలను (120-125 రోజులు) ఎంచుకోవాలి.ప్రత్తి : ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడతెగులు తేలికగా ఆశించవచ్చు. వర్షాలు తగ్గిన తరువాత వడ తెగులు సోకిన మొక్కల మొద్దల్ల దగ్గర, 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును, లీటరు నీటికి కలిపి వారం వారం వ్యవధిలో రెండుసార్లు మొక్కల మొదాళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె ఒక కిలో ఎకరానికి లేదా, 500 మిల్లీ లీటర్లు నానో యూరియా, ఎకరానికి 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే తగిన ఫలితం ఉంటుందని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ రైతులకు పలు సూచనలను చేశారు.

# ఆరోగ్య సహాయనిధి పేదల పెన్నిధి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే అనారోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న శ్రీశైలంగౌడ్ జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ,జాలిం పవన్,యండి బషీరుద్దీన్, నక్క సురేష్ బాబు, కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయ్యే ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెయిటింగ్ హాల్ ప్రారంభించిన డెక్కన్ టోల్ వేస్ లిమిటెడ్

■ రీజినల్ హెడ్ వినీష్ కుమార్




**సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి జులై 28 :** కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాలలోని జాతీయ రహదారి-65 మహారాష్ట్ర/కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి వరకూ డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రాయితీదారుగా ఉంది ఇది సేకురా హైవేస్ లిమిటెడ్ యొక్క గ్రూప్ కంపెనీ ఈ గ్రూప్ తన సిఎస్ఆర్ చొరవల ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉందిసోమవారం ఉదయం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ వినీష్ కుమార్ రీజినల్ హెడ్ ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే డాక్టర్ సంధ్యా రాణి(మునిపల్లి మెడికల్ ఆఫీసర్)ఓపిడి నూతన గదులను ప్రారంభించారుఈ సందర్భంగా రీజినల్ హెడ్ వినీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ మరియు మొత్తం ఆసుపత్రి అనుభవాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు అందరికీ అందుబాటులో ఉండే మరియు గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము

కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్ ప్రతికూల వాతావరణంలో సంప్రదింపులు మరియు వైద్య సేవల కోసం ఎదురుచూసే వారికి మరింత సౌకర్యవంతమైన విశాలమైన మరియు రోగులకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది మునిపల్లి మెడికల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంగారెడ్డి కలెక్టరేట్లో రోదించిన శిగాచి పరిశ్రమ బాధితులు మాజీ మంత్రి హరీష్ రావు







**సంగారెడ్డి జులై 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :** పాశమైలారంలో జూన్ 3వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు, ఈడుపులతో అందరికీ కన్నీళ్లు తెప్పించాయి. మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో కార్మికుల కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగినది. మరణించిన కుటుంబ సభ్యులకు పరిహారాన్ని ఇప్పించాలని కోరారు.

■ సిగాచి పరిశ్రమ బాధితులకు న్యాయం చేయాలి హరీష్ రావు

సియాచి పరిశ్రమలో ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు కుటుంబాలకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శిగాచి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాల సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మరియు సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఇలాంటి అప్పుడు ప్రభుత్వాలు హామీలు ఇవ్వకూడదని హామీలు ఇచ్చినట్లయితే తప్పకుండా హామీలను నెరవేర్చాలని ఆయన సూచించారు.

■ బాధిత కుటుంబాలకు పరిహారం తప్పకుండా ఇవ్వాలి హరీష్ రావు డిమాండ్

పాషా మైలారం శివాజీ పరిశ్రమ పేలుడు ఘటనలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించిన విషయం తెలిసింది సుమారుగా 48 మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పట్టించుకునే నాథుడు లేకుండా సంగారెడ్డి జిల్లాలోని ఉన్నత అధికారుల పరిస్థితి అలాగే ఉందని యజమాన్యాలపై ఆయన స్పందించారు. మరణించిన కుటుంబ సభ్యులకు రూపాయలు కోటి . రూపాయల చొప్పున యాజమాన్యం ద్వారా పరిహారం అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అయితే ఇప్పటికీ వారికి బయ్యారం చెల్లించకపోవడంతో విఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు బాధితులతో కలిసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిశారు. దుర్మరణం పాలైన కార్మికుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు..

■ ఎనిమిది మంది కార్మికుల జాడనే లేదు హరీష్ రావు

శిగాచి పరిశ్రమలో మరణించిన కుటుంబాలలో 8 మంది జాడలేరని వారి కుటుంబ సభ్యులకు 10000 చొప్పున కూడా ఇవ్వలేరని వాళ్ళ కుటుంబాన్ని గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన తెలిపారు. కలెక్టర్ తో మాట్లాడుతూ ఆయన మృతులకు తప్పకుండా నష్టపరిహారం చెల్లించాలని, కోటి రూపాయలు ఇస్తుంటే వద్దనే వారు ఎవరైనా ఉన్నారా వీళు ్ళ డ్రామాలు చేస్తున్నారు కాబట్టి కోటీశ్వరులు అయిదామని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్మిక కుటుంబ సభ్యులు అదనం కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసి మాట్లాడడం జరిగినది. నష్టపరియాల అనేది తప్పకుండా ఎవరిది వారికి ఇవ్వాలని పరిశ్రమలో పనిచేసిన కార్మికులకు ఎవరి వంతు వాటవారికి ఇచ్చి కోటి రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. కుటుంబ సభ్యులు అందరితో కలిసి రోధిస్తూ కలెక్టరేట్లకు వెళ్లారు. ఇలాంటి దారుణం ఎక్కడ జరగదని 50000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

- పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలి.తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టిసారించాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 28 :**ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి,హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సర్ఫరాజ్ అహ్మద్ అదనపు కలెక్టర్ బీఎస్ లత తో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు,యూరియా, ఎరువుల నిల్వలు,రోడ్ల పరిస్థితి తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వర్షాల వల్ల ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరిగిందా, పశు సంపదకు ఏమైనా ఇబ్బంది కలిగిందా,వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా, తాగునీరు ఏమైనా కలుషితమైందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ వర్షాల వల్ల గ్రామాల్లో వ్యాధులు సంభవించే అవకాశం ఉందని,విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలని,నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలని పేర్కొన్నారు.మంచినీటి ట్యాంకుల్లో తాగునీరు కలుషితం కాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,జ్వరాలు వస్తే ప్రజలను వెంటనే ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఒక వేళ మళ్లీ భారీ వర్షాలు కురిస్తే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలనీ సూచించారు.వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని,లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు,చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడా డెంగీ,మలేరియా, టైఫాయిడ్,విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని,అన్ని ప్రాంతాల రైతులకు ఎరువుల సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు.మొత్తానికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని అంశాలను ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జగిత్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్, సేల్స్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఎరువులు,యూరియా అమ్మకాలపై వివరాలు అడిగితెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎరువులు అందించాలని సూచించారు. ఎరువుల గోదాంను పరిశీలించారు. రోజువారీ ఎరువుల అమ్మకాలపై ఆరా తీశారు.

# పత్తి మధ్య మునగ నాటండి లాభాలను రెట్టింపు చేసుకోండి

- రైతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 28 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్:-** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పార్టీని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు.ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరిఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్నిఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు.మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చున్నారు.డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పౌండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పౌండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చున్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి. మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు. మన జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.10-12 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు.పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90% సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అప్లికేషన్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత

**అధికారులను ఆదేశించారు**





**కొత్తగూడెం ఆర్ సి జూలై 28 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. స్థానిక కలెక్టరేట్లో,ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు. టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఏ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) నందు ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.జూలూరుపాడు మండలం సాయిరాం తండా కు చెందిన గుగులోతు వీరు తన కుటుంబ సభ్యులతో కలిసి తాటాకు ఇంటిలో నివాసం ఉంటున్నానని తేదీ. 26/2/2025 న కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా తన ఇల్లు పూర్తిగా దగ్ధమై పిల్లల సర్టిఫికెట్స్, భూమి కాగితాలు, నగదు అన్ని దగ్గం అయ్యాయని తాము నివసించడానికి నివాసం లేక ఇబ్బంది పడుతున్నామని డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం హౌసింగ్ పీడీ అధికారి కి ఎండార్స్ చేశారు.ఇల్లందుకు చెందిన పోకల రాధ తన తల్లి పోకల కోటమ్మ, గతంలో తల్లి పేరు మీద గృహపట్టా మంజూరయ్యిందని, (పట్టా నంబర్: 211). ప్రస్తుతం తన తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా, ఒంటరిగా ఉన్న తనను వారసురాలిగా గుర్తించి, వారసత్వ చట్ట ప్రకారం తమ ఇంటికి సంబంధించి గృహ పట్టాను తన పేరపై మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం ఇల్లందు తహసీల్దార్కు ఎండార్డ్ చేయబడింది.మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారంమని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు తాసిల్దారు కు ఎండార్స్ చేశారు.జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన గడిగ వెంకటేశ్వర్లు తన కుమారుడు గడిగ జస్వంత్ ఎనిమిదో తరగతి చదువుటకు చుంచుపల్లి బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు నందు సీటు ఇప్పించగలరని ఒకవేళ చుంచుపల్లి నందు సీటు రాలేనిచో మరి ఎక్కడైనా సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, (జిల్లా ప్రతినిధి) జులై 28 :**ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై పగటివేల భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేలా చర్యలు తీసుకొని మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కన్నేపల్లి గ్రామస్తులు కన్నేపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్, అసైన్డ్, ఇనాం, లావుని, ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందిన తోట పోచన్న తనకు గల భూమిలో వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో ఇంటి నెంబరు పొంది పట్టా తీసుకున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజి పేట శివారులో భూమి ఉంది, ఇట్టి భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్ట్ క్రింద కాలువ నిర్మాణం లో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన రాదండి లావణ్య తన పేరిట చెన్నూర్ శివారులో గల భూమిలో కొందరు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో తమ గ్రామ ఊర చెరువుకు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మొహమ్మద్ నిక్షత్ తబస్సుమ్ తాము 12 సం.ల క్రితం పెద్దపల్లి పట్టణానికి వచ్చామని, తమ రేషన్ కార్డు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో
72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోపిశెట్టి వెంకటేశ్వర్లను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తల్లాడ, తెలంగాణ పత్రిక జూలై 28 :** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు నీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, శీలం కోటారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా ఉ న్నారు.

# రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలి



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 28 :**కథలాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రధాన రహదారి నుండి మాడల్ స్కూల్ వరకు మంజూరు అయిన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కథలాపూర్ ఎంపీడీఓ కు వినతిపత్రాన్ని అందించారు. మోడల్ స్కూల్,కస్తూరిభా స్కూల్, జూనియర్ కళాశాల కు ఈ. దారిలో వెళ్లే విద్యార్థులకు వర్షం కురిసినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పనులు వెంటనే ప్రారంబించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి,గాంధారి శ్రీనివాస్,ధర్మపురి జలందర్, గడ్డం జీవన్ రెడ్డి,ప్రసాద్,కాసోజి ప్రతాప్ బీజేపీ నాయకులుపాల్గొన్నారు.

# గడ్డిపల్లి మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్



**(తెలంగాణ పత్రిక) జులై 28 గరిడేపల్లి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు,స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం కలదు. కావున అర్హులైన విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఆరవ తరగతి లో చేరే బాలురకు హాస్టల్ వసతి కలదు. బాలికలకు డే-స్కాలర్ సీట్లు కలవు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు డే- స్కాలర్ సీట్లు కలవు. కావున తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఎం గడ్డిపల్లి మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జంపాల ప్రసన్న కుమారి తెలిపారు.

# సంగారెడ్డి కలెక్టరేట్‌లో గుండెలవిసేలా రోదిస్తున్న ప్రమాద బాధితులు



**జహీరాబాద్ ప్రతినిధి జులై 28 (తెలంగాణ పత్రిక) :**సంగారెడ్డి కలెక్టరేట్‌లో గుండె లవిసేలా రోదిస్తున్న ప్రమాద బాధితు లుపాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాద బాధితులతో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆందోల్ మాజి ఎమ్మెల్యే కలిసి సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుఅగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షలు ఇస్తామని చెబితే 50వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారుతీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షలు ఇచ్చి నెల నెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు

# డిప్టేషన్ రద్దుచేసి మా టీచర్ ను మాకు ఇవ్వండి



**చిన్న శంకరం పేట జూలై 28 (తెలంగాణ పత్రిక :**డిప్టేషన్ రద్దుచేసి మా టీచర్ ను మాకు ఇవ్వాలంటూ మంగళవారం విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల వద్ద సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక పాఠశాలలో 107 మంది విద్యార్థులు ఉన్నారని 120 ఉంటేనే ఐదుగురు టీచర్లు ఉండాలని నిబంధనతో ఒక టీచర్ ను డిప్రెషన్ పై వేరొక పాఠశాలకు అధికారులు పంపించారని దీనివల్ల పాఠశాలలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని డిప్టేషన్ వెళ్లిన వెళ్లిన టీచర్ ను మళ్ళీ పాఠశాలకు పంపించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# డిగ్రీలో చేరుటకై దోస్త్ రిజిస్ట్రేషన్ కి చివరి అవకాశంలి

- ప్రిన్సిపల్ ప్రమీల

**ఏటూరునాగారం(ములుగు) జులై28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఇంటర్ పాసైన విద్యార్థులు డిగ్రీ కళాశాలలో చేరుటకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకి చివరి అవకాశం కల్పించారు. ఎంసెట్, నీట్, టిటిసి, నర్సింగ్ వంటి పరీక్షలపై వేచి డిగ్రీలో చేరనీ విద్యార్థులు డిగ్రీలో చేరుటకు, దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఈనెల 31 /7 /2025 వరకు మరల అవకాశం కల్పించారు. అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి. ప్రమీలతెలిపారు.గ్రూపుల వివరాలు బి జెడ్సి, ఎమ్పీసి,జెడ్,సి,బి.కామ్ కామర్స్, బి కామ్ జనరల్,బి కామ్ కంప్యూటర్,బీ.కామ్ జనరల్,పైన తెలిపిన గ్రూపులలో చేరుటకు ఆసక్తి ఉన్నవారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు.95159 60845,9866242712

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 28( తెలంగాణ పత్రిక) :**శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ఆదేశాల మేరకు కోహీర్ మండలానికి వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు గాను ?4,19,500విలువ గల చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోహీర్ మాజి సర్పంచ్ కలీం వజీద్ సందీప్ నిరంజన్ గోడియార్పల్లి పార్టీ అధ్యక్షులు నర్సింలు మనియర్పల్లి పార్టీ అధ్యక్షులు నగేష్ చింతల్ ఘాట్ గ్రామ పార్టీ అధ్యక్షులు సొలొమోన్ తదితరులు పాల్గొన్నారు ఈ సంధర్బంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షునికి నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు

## పర్యావరణ పరిరక్షణలో చెట్లను నాటిన విద్యార్థులు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 28) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి స్కూలు లో ఈ రోజు విద్యార్థులచే చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులందరు తమ వంతుగా ఒక్కొక్కరు ఒక్క చెట్టు ను నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ముందు తరాల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో మంచి వాతావరణాన్ని అందించేందుకు విద్యార్థులతో చెట్లను నటించారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ కార్యదర్శి అలువాల ధర్మయ్య, నేరెళ్ల మునీందర్ గౌడ్, స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ



**మంగపేట జూలై 28 (తెలంగాణ పత్రిక) :**మంగపేట మండలం చేరుపెల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్లు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ దుర్భరంగా మారాయి. అయినా కూడా బ్లీచింగ్, డ్రైనేజీ క్లీనింగ్ లాంటి పారిశుద్ధ్య పనులు, వీధులలో ఉన్నటువంటి చెత్త తీసివేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ గ్రామ పంచాయతీలో శానిటేషన్ వర్కర్లు ఉన్నా కూడా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీరు నిలువ ఉండడం వల్ల దోమలు బెడద ఎక్కువ ఉంది అని ఊరిలో ప్రతి ఇంట్లో ఒకరు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తొ బడపడుతున్నారు. ఇటీవలే గ్రామంలో ఒకరు డెంగ్యూ కి గురి అయ్యి చనిపోయారని ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి దోమల వలన విష జ్వరాలు సోకకుండా బ్లీచింగ్, ఫాగింగ్, డ్రైనేజీ క్లీనింగ్ చేయించాలని ప్రజలు సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే దృష్టిసారించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## షి టీం ఆధ్వర్యంలో మహిళలకు విద్యార్థులకు అవగాహన సదస్సు





**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్, ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, క పెంచికల్పేట్ మండలం చెడ్వాయి గ్రామంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో మహిళల, విద్యార్థుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ.... విద్యార్థినులకు భద్రతా చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురి అయినట్లయితే వెంటనే కాగజనగర్ షీ టీం నెంబర్ 8712670565 నెంబర్ కి సమాచారం అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు , షీ టీం సిబ్బంది రమాదేవి, స్వప్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 49 జీవోను పూర్తిగా రద్దు చేయాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి



**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** గిరిజన జీవనశైలికి వ్యతిరేకంగా ఉన్న 49 జీవోను వెంటనే రద్దు చేయాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. హైదరాబాద్ లోని డి.ఎస్.ఎస్ భవన్లో మంత్రులు సీతక్క అడ్లూరి లక్ష్మణ్ ను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన 49 జీవో ని పూర్తిగా రద్దు చెయ్యాలని వారికి వారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూములకు సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా 49 జీవోను విడుదల చేశారని దాని వెంటనే రద్దు చేయాలని ఆమె మంత్రులతో తెలియజేశారు.

## శ్రీకృష్ణ కాలనీలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**సదాశివపేట, జూలై 28, ( తెలంగాణ పత్రిక) :** సదాశివపేట పట్టణంలోని శ్రీకృష్ణ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ శ్రీకృష్ణ కాలనీ కాంగ్రెస్ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ గుండు రవికుమార్, కోవూరు శంకర్ గౌడ్, సజ్జి భాయ్ నాయకులు తుకారాం, కళ్యాణ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు

# 282 జీవోను వెంటనే రద్దు చేయండి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్



**సిరిసిల్ల టౌన్ జూలై 28 (తెలంగాణ పత్రిక) :**ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్లలో కార్మికులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల ను శ్రమ దోపిడీకి గురి చేసే విధంగా యజమానులకు కార్మికులను కట్టు బానిసలుగా చేసేలా ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కారని 10 గంటలు కార్మికులు పనిచేయాలని నిర్దేశించే జీవోను తేవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పని గంటలు పెరగడం వల్ల కార్మికులు మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. మహిళా కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి నెలకొంటుందని అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని కార్మికులను రోడ్డు పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని అరచేతిలో వైకుంఠం చూపించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేసారని కార్మికులపై పని భారం మోపడం బాధాకరమన్నారు. ఇప్పటికే కనీస వేతనాలు అమలు లేదని, పెండింగ్లో ఉన్న పిఆర్సి, డి ఏ లు ఇవ్వకుండా తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా జీవోను రద్దు చేయాలని, లేని పక్షంలో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఏం చేస్తున్నావ్ కార్యక్రమంలో కొక్కుల ప్రసాద్, నాంపల్లి కొమురయ్య, జిందం రమేష్, బింగి రాజమౌళి, నల్ల లింగం, లావణ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు

# 90 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం
- 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది
- 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు









**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 28 ( తెలంగాణ పత్రిక) :**పెద్దపల్లి మండలం, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సోమవారం రోజున 90 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు తదుపరి ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేసి గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అందజేశారుఅనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు ఎంపీడీఓ శ్రీనివాస్,మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,సింగిల్ విండో నర్సింహా రెడ్డి,నుగిళ్ల మల్లన్న,సయ్యద్ మస్రత్,సందనవేణి రాజేందర్, కలవేణి మహేందర్, ఏడల్లి శెంకర్, ముత్యాల నరేష్, ఆర్నూటీ సంతోష్,కడర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పోల్సని మల్లేష్, కొమ్ము కర్ణాకర్, కొమ్ము అభిలాష్,చిట్టావేన మోహన్,నల్లగొండ కుమార్,గుర్రం రమేష్, ఏద్దు కుమార్, కోట శరత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 28 ( తెలంగాణ పత్రిక ) :**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణుసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.గోదావరిఖని ఎన్టీఆర్ నగర్ కు చెందిన సామాజిక కార్యకర్త బి. వంశీ కృష్ణ గోదావరిఖనిలో గల్లీకి ఒక్క బెల్టు షాపు కొనసాగుతుందని, ఆర్టిఐ లో తనకు తప్పుడు సమాచారం అందించారని,మున్సిపల్ కార్పొరేషన్ పర్యాటక కేంద్రాలు పర్మిట్ రూమ్ లు ఉండకూడదు అనే ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రామగుండం కార్పొరేషన్ పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వైన్ షాపులకు అనుబంధంగా భారీ విస్తీర్ణంలో పర్మిట్ రూములు ఏర్పాటు చేశారని, బెల్ట్ షాప్ లోను నిర్మూలించడంతోపాటు తప్పుడు సమాచారం అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అబ్కారి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం ఇందిరానగర్ కు చెందిన కల్లూరు వెంకటి తనకు తన ఇద్దరు ఆడపిల్లలు పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బృందావన్ కాలనీ వాసులు తమ నివాసాల సమీపంలో ఉన్న రైస్ మిల్స్ బూడిద దుర్వాసన వెదజల్లే పొగను వ్యర్థ జలాలను నిర్లక్ష్యంగా విడుదల చేస్తున్నాయని, దీనివల్ల బృందావన్ కాలనీలో నివసించే ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, తమ సమస్యకు పరిష్కారం చూపాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన

- దొరశెట్టి సత్యమూర్తి
- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి
- ఆప్యాయంగా పలకరిస్తూ ఆహ్వానించిన
- తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూర్ జులై 28,( తెలంగాణ పత్రిక) తాండూర్ :**బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వీడి, కాంగ్రెస్ పార్టీలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో సోమవారం తాండూర్ పట్టణంలో వాల్మీకి నగర్ లోని మంతట్టి పాండయ్య కళ్యాణ మండపం లో తాండూర్ పట్టణలోని 23 వార్డ్ వాల్మీకి నగర్ వాసులతో కాంగ్రెస్ పార్టీలో చేరిన దొరశెట్టి సత్యమూర్తి. ఈ మేరకు తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... బహుజన్ సమాజ్ పార్టీ ( బీఎస్పీ) నీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దొరశెట్టి సత్యమూర్తి కి కాంగ్రెస్ పార్టీ జెండా, విలువలు, మార్గదర్శకాల పట్ల పరిచయస్తుడే అని పేర్కొన్నారు. దొరశెట్టి సత్యమూర్తి కుటుంబీకులు , గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ , ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలుగా శ్రమిస్తున్నారని తెలియజేశారు. తాండూర్ పట్టణంలోని 23వ వార్డ్ వాల్మీకి నగర్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడాలని దొరశెట్టి సత్యమూర్తికి సూచించారు. ప్రతిపక్ష పార్టీలు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లు కాంగ్రెస్ ప్రభుత్వం పై కక్షపూరితంగా చేస్తున్న విమర్శలకు గురికాకుండా పాత, కొత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు కలయికతో కాంగ్రెస్ పార్టీ జెండా కింద ప్రతి ఒక్కరూ పనిచేయాలని సభా ప్రాంగణాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు.

- అభివృద్ధి యే లక్ష్యంగా దొరశెట్టి సత్యమూర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలు అట్టడుగు స్థాయి నిక్కాస్పైన నిరుపేదలకు అమలు కావడం పట్ల ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల వ్యవధిలోపే తాండూర్ నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ఆశయ సాధనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు దొరశెట్టి సత్యమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పట్లోళ్ల బాల్ రెడ్డి, బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్, తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, పట్లోళ్ల నరసింహులు, తాండూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, ప్రభాకర్ గౌడ్, నీరజ బాల్ రెడ్డి, తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హబీబ్ లాల, మహిళా అధ్యక్షురాలు మాధవి, తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, తాండూర్ పట్టణం 23 వార్డ్ వాల్మీకి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భరత్ రెడ్డి, తాండూర్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు బంటు వేణు, సంతోష్, పట్లోళ్ల రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు నమ్మకానికి నాగార్జున డెయిరీ పాలఉత్పత్తులు

- డెయిరీ ఏర్పాటుతో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు..
- నాగార్జున మిల్క్ పార్లర్ ను సద్వినియోగం చేసుకోవాలి...
- డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు..








**చిగురుమామిడి,జూలై28 (తెలంగాణ పత్రిక):**నాణ్యతకు నమ్మకానికి మారుపేరుగా నాగార్జున డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని,సుందరగిరిలో ఏర్పాటుచేసిన నాగార్జున డైరీ పాల ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు కోరారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎక్స్ రోడ్ లో ఏర్పాటుచేసిన నాగార్జున మిల్క్ పార్లర్ ను చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణతో కలిసి మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ నాగార్జున డెయిరీని 2006సంవత్సరంలో ప్రారంభించామని నాటి నుండి నేటి వరకు నాణ్యతలో రాజీపడకుండా వినియోగదారులకు నాణ్యమైన పాలు,పాల ఉత్పత్తులను అందజేస్తున్నట్లు తెలిపారు.నాగార్జున డెయిరీ ఆధ్వర్యంలో రోజుకు 50వేల లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు.నాగార్జున డెయిరీ ఏర్పాటు చేసినప్పటి నుండి దాదాపు 4వందల మందికి ఉద్యోగా అవకాశాలు కల్పించామని,వేలాది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నట్లు మేనేజర్ ప్రభాకర్ రావు వివరించారు.నాగార్జున డెయిరీ పాల ఉత్పత్తులను విక్రయిస్తూ సంస్థకు అండగా నిలుస్తున్న వినియోదారులకు వారు ధన్యవాదాలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా సుందరగిరి లోని చౌరస్తాలో ఏర్పాటు చేసిన నాగార్జున పార్లర్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డెయిరీ జోనల్ సేల్స్ మేనేజర్ దేనిశెట్టి శివకుమార్, పార్లర్ నిర్వాహకులు కొలిపాక అజయ్,ఏఎస్ఎం లు విజయ్, వెంకటేష్ ,కేష్, రంజిత్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు ఎరువులు విత్తనాల పై అధిక రేట్లు వడ్డీలతో నిలువు దోపిడీ

- మండలంలో రైతుకు న్యాయం చేసే విధంగా చర్య తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఏ ఐ యు కె ఎస్ మెమోరాండం



**తెలంగాణ పత్రిక(న్యూస్) జూలై 28:**ఆళ్లపల్లి మండలం:మండల పరిధి లోని రైతులకు అధిక వడ్డీతో డబ్బులు ఇచ్చి ఎరువులు విత్తనాలపై అధిక రేట్లతో వసూల్ చేస్తున్న దళారులపై చర్య తీసుకోవాలని రైతులకు ఖరీఫ్ సీజన్లో ఎరువులు విత్తనాలు సకాలంలో అందించాలని వ్యవసాయ శాఖ అధికారికి మెమోరాండం.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల అఖిలభారత ఐక్య రైతు సంఘం అధ్యక్షులు పూసం రాంబాబు మాట్లాడుతూ వ్యాపారస్తులు ప్రతి ఏటా ఎరువులు విత్తనాలపై రైతుల మీద అధిక వడ్డీతో నిండా ముంచుతున్నారని తెలిపారు ప్రైవేటు వ్యాపారస్తులను వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని తెలిపారు వ్యవసాయ శాఖ అధికారికి ఖరీఫ్ సీజన్లో రైతుకి ఎరువులు విత్తనాలు సకాలంలో అందే విధంగా చర్య తీసుకోవాలని ఆళ్లపల్లి మండల అఖిలభారత ఐక్య రైతు సంఘం తరపున మెమోరాండం అందజేయడం జరిగిందని తెలిపారు ప్రభుత్వం రేటు యూరియా పై 250 రూపాయలు ఉంటే మండలంలోని కొంతమంది వ్యాపారస్తులు యూరియా పై 550 రూపాయలు 600 రైతు పై వసూలు చేస్తున్నారని అదే కాకుండా 600 రూపాయలకు ఇచ్చి వడ్డీలు వసూలు చేస్తున్నారని రైతును నిండా ముంచుతూ ఎరువులు విత్తనాలు ఇచ్చి అధిక రేట్లు వడ్డీలతో వసూలు చేస్తున్న వారిపై మండల వ్యవసాయ శాఖ అధికారి చర్య తీసుకోవాలని అన్నారు రైతుబిడ్డ ఎప్పుడు మోసపోతూనే ఉన్నాడని ఇప్పుడైనా మండల వ్యవసాయ శాఖ అధికారులు కండ్లు తెరిచి విత్తనాలు ఎరువులు సకాలంలో అందించే చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆళ్లపల్లి మండల కార్యదర్శి ఏడుల్ల రామనాథం కమిటీ సభ్యులు గోగ్గలవెంకటేశ్వర్లు,మాచర్ల సత్యం,ఏడుల్ల రామ నరసయ్య,పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా







**ఏటూరునాగారం(ములుగు) జులై28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యంలో జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా సూచించారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంక ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఐ టి డి ఏ, ఏటూరు నాగారం సమావేశమందిరంలో ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసిఅధికారులతో భారీ వర్షాలు, వరదల పై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా మాట్లాడుతూ భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టినికేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనాన తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగాప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో జలదిగ్బంధం, చిక్కుకున్న ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు గుర్తించి, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు.భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు.
అంతకముందు దొడ్ల, కొండాయి బ్రిడ్జిని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా పరిశీలించారు. అనంతరం రామన్న గూడెం లో గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం రేషన్ కార్డు

- మొర్రాయిపల్లె,చీకోడ్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ





**ముస్తాబాద్ జూలై 28(తెలంగాణ పత్రిక) :**ముస్తాబాద్ మండలం లోని మొర్రాయిపల్లె,చీకోడ్ గ్రామాలలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం,కానీ వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తుంది అన్నారు.రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు.మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు కానీ జిల్లా కలెక్టర్,ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేశారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరరు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్యంగౌడ్,జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య,మొర్రాయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు రాగం కుమార్,చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్, సడిమెల శంకర్,పల్లె రాజా నర్సయ్య,మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, మొర్రాయిపల్లె,చీకోడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి
## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి జూలై 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ.మాణిక్యం :**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ప్రాధాన్యత నస్తూ వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమగ్ర కలెక్టరేట్ కార్యాలయం సభ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు అదన కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డిఓ పద్మజరానికి వినతి పత్రాలు సమర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినతి పత్రాలు ఇచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశించడం జరిగినది. ప్రజావాణి ప్రజా సమస్యల కోసం నిర్వహిస్తున్నది కాబట్టి ప్రజల సమస్యలు తప్పకుండా పరిష్కరించాలని ఆయన తెలిపారు.

# కేశంపేట విద్యుత్ సమస్యలకు పునాదిరాళ్లు

- రూ.25 లక్షలతో మరమ్మతులకు శ్రీకారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హస్తం



**తెలంగాణ పత్రిక/షాద్ నగర్ :**కేశంపేట మండల కేంద్రంలోని విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలను పరిష్కరించేందుకు రూ.25 లక్షల నిధులతో మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన పాత విద్యుత్ లైన్లు తరచూ సమస్యలకు దారి తీస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ మేరకు గ్రామ విద్యుత్ సమస్యను మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి శాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయడానికీ, విస్తరించిన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు వేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయించారు.పాత సమస్యకు పరిష్కారం దొరకడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఎమ్మార్వో, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్





**ఆదిభట్ల మున్సిపాలిటీ జులై 28 ( తెలంగాణ పత్రిక):-**ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (76) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ 32,ఇతర శాఖలకు 44,మొత్తం 76 దరఖాస్తులు అందాయిఅన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ



**కోదాడ : జూలై 28 :**నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆదేశానుసారం రేషన్ కార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. సుమారు గుడిబండ గ్రామానికి సంబంధించిన 900 కుటుంబాల అర్హులైన నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ కు చేరుకొని మీ యొక్క నూతన రేషన్ కార్డులను తీసుకోవాలన్నారు.

# హాయ్ స్పందన రెస్టారెంట్ ప్రారంభం



**సత్తుపల్లి, జులై 28 (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి పట్టణం, బస్టాండ్ ఇన్ గెట్ ఎదురుగా ప్రొప్రైటర్ రాజు హాయ్ స్పందన నూతన రెస్టారెంట్ ను సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించి,యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ గా అజయ్ యాదవ్



**కల్లూరు, జూలై 28 (తెలంగాణ పత్రిక) :** కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ గా అజయ్ యాదవ్ ఐ ఏ ఎస్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం అధికారులు, పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సయంబు వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రావణం మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,28 (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో సయంబు వెలిసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రావణమాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర నామాలతో పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ జగ్గా అశోక్ గౌడ్, మాజీ చైర్మన్ తలారి మల్లేశం ఆలయ పూజారి బసవప్ప, ముత్తబాయ్, మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## నేరాలు, చోరీలు అదుపు చేసేందుకే సీసీ కెమెరాలు అవసరం

- వెల్దుర్తి ఎస్ఐ రాజు



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,28 (తెలంగాణ పత్రిక):**వెల్దుర్తి మండల వ్యాప్తంగా కల్లు దుకాణా లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వెల్దుర్తి ఎస్ఐ రాజు సూచించారు. సోమవారం కల్లు దుకాణాల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ చట్టం 2014 ప్రకారం కల్లు దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నేరాలు, చోరీలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు నివారించొచ్చని వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు

## ఆగస్టు 1, న ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ హుజూర్నగర్ కు రాక



**కోదాడ మండలం :** పరిధిలోని తొగర్రాయి గ్రామ ఎమ్మార్పీఎస్ (ఎం ఎస్ పి) గ్రామ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువు, వికలాంగులకు గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు ఒంటరి మహిళలకు 2000 నుండి 4000, వికలాంగులకు 4000 నుండి 6000 పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటివరకు పెంచలేదని దీనిపై తీవ్రంగా ఖండిస్తూ ఆగస్టు 1, వ తారీఖున హుజూర్నగర్ లో నిర్వహిస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు.

## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**గొల్లపల్లి జూలై 28 తెలంగాణ పత్రిక :**గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన ఇంటి పెద్దను కోల్పోయిన ఇరు కుటుంబాలకు పద్మశాలి మండల సంఘం సభ్యులు అండగా మేమున్నామంటూ ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు. రాఘవపట్నం గ్రామానికి చెందిన ఓడ్నాల మల్లేశం , కొలిపాక రాజేశంలు అనారోగ్యం తో ఇతర కారణాలతో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా పద్మశాలి మండల సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించి అండగా ఉండాలని కోరారు.మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తి తో ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించిన దాతలకు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండలం పద్మశాలి ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, కోశాధికారి అంకం లింబాద్రి, చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లె మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, రాఘవపట్నం మాజీ ఉపసర్పంచ్ ఓడ్నాల ఆంజనేయులు, సంఘం అధ్యక్షులు వెంగల్ దాస్ మల్లేశం, ప్రధాన కార్యదర్శి అంకం గణేష్, కొలిపాక రాజేశం, కోలిపాక నారాయణ, కొలిపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**మునగాల ప్రతినిధి, జూలై 28, (తెలంగాణ పత్రిక) :**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కళా జాత ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తి గత బాధ్యత గా ఈ వర్ష కాలం సీజన్ ముగిసే వరకు పరిసరాల పరిశుభ్రత ను పాటించి ఈగలు దోమలు దరి చేరకుండా చూడాలని, మురుగు నీటి నిల్వలను తొలగించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులు పాల కుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, గంట భిక్ష పతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మాగి శంకర్, కుందమల్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, సిరి పంగి రాధ, మల్లమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర తహశీల్దార్ పై ప్రజావాణిలో ఫిర్యాదులు

- మండలంలోని పలువురి భూ సమస్యల పరిష్కారంపై లంచం డిమాండ్



**తెలంగాణ పత్రిక గంగాధర జులై 28:**కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఆచంపల్లి, గట్టుబూత్కూర్, గ్రామాలకు చెందిన గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారి అనుపమ రావు పై సోమవారం ప్రజావాణి లో బాధితులు పిర్యాదు చేసారు. వివరాల్లోకి వెళ్తే గంగాధర మండలం ఆచంపల్లి గ్రామానికి చెందిన రేగుల భూమయ్య తండ్రి ఎల్లయ్య, లకు ఆచంపల్లి రెవెన్యూ శివారులోని సర్వే నంబరు 316/సి లో విస్తీర్ణం ఎ. 1-02 1/2 గుంటల భూమికి గాను ఎ. 1-001/2 గుంటల భూమి మాత్రమే ఆన్లైన్లో నమోదు అయింది. మిగతా రెండు గుంటల భూమి వేరే వ్యక్తి పేరు మీద నివాస స్థలాల కింద ఆన్లైన్లో చూపిస్తుంది అని ఈ విషయంపై రేగుల భూమయ్య మండలంలోని తహసిల్దార్ అనుపమ రావు కి ఫిర్యాదు చేయగా ఆన్లైన్లో పేరు మార్చిడికి లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసిందని బాధితుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు. అలాగే గట్టుబుత్కూర్ గ్రామానికి చెందిన అముదగొని ఎల్లమ్మ కి గట్టుబుత్కూర్ రెవెన్యు శివారులోని సర్వే నెంబర్ 694ఎ లో విస్తీర్ణం ఎ.0-0900 గుంటల భూమి విరాసత్ గూర్చి మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా కార్యాలం నుండి ఎవరు స్పందించక పోవడంతో తహసిల్దార్ సమస్య గురించి ప్రశ్నించగా 20 వేల రూపాయల డిమాండ్ చేసిందని అముదగొని ఎల్లమ్మ ప్రజావాణి లో పిర్యాదు చేసినట్టు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మారాజు లక్ష్మి కొనుగోలు చేసిన భూమి సర్వే నెంబర్ 1167బి/1/2 విస్తీర్ణం ఎ0-0060 గుంటల భూమి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకొని మరుసటి రోజు రిజిస్ట్రేషన్ కొరకు వెళ్తే తహసిల్దార్ 50 వేల రుపాయలు లంచంగా డిమాండ్ చేసారు అని ప్రజావాణి లో పిర్యాదు చేసినట్టు తెలిపినారు. ఒంటెల భాస్కర్ రెడ్డి, వారి కుంటుంబ సభ్యులు వాటాలు పంచుకోలేదు అని తన సోదరుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చూస్తున్నాడు అని సర్వే నెంబర్ 519 లో విస్తీర్ణం ఎ 1-1000 గుంటల భూమి లో మేము ఇరువురం అన్నములం భూమి పంచుకోలేదు ఇట్టి సర్వే నెంబర్ లో రిజిస్ట్రేషన్ లు చేయ కూడదు అని పలు మార్లు తహసిల్దార్ కి పిర్యాదు చేసినప్పటికీ. మా సోదరుడి దగ్గర లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేసిందని బాధితుడు ప్రజావాణి లో ఫిరియదు చేసినట్టు తెలిపారు. ఇలాంటి అవినీతి అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## బోగస్ పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఎన్పి ఆర్డి

- బోగస్ పేరుతో అర్హుల పెన్షన్లు తొలగిస్తే ఉద్యమమే
- నిజమైన లబ్ధిదారులపై అన్యాయం జరిగితే ఊరుకోం
- ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరుకొని రాజు హెచ్చరిక



**షాద్ నగర్. జులై 28(తెలంగాణ పత్రిక) :**బోగస్ పెన్షన్ల తొలగింపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) స్వాగతించింది. అయితే, అదే పేరుతో అర్హులైన లబ్ధిదారుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర నిరసనలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు సోమవారం విలేకరులతో మాట్లాడారు. చేయూత పెన్షన్ పునఃసమీక్షలో పేస్ రికగ్నిషన్‌ను తప్పనిసరి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, అనారోగ్యం, ఉపాధి కోసం వలసలు వెళ్లిన లబ్ధిదారులు ఈ ప్రక్రియలో పాల్గొనలేకపోతున్నారు. దీని వల్ల నిష్కారణంగా వారి పెన్షన్లు నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోంది తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.67 లక్షల మంది లబ్ధిదారులు పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 22.72 లక్షల మందికి పోస్టల్ ద్వారా, 19.95 లక్షల మందికి బ్యాంకు ద్వారా పెన్షన్లు పంపిణీ అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతినెలా సుమారు రూ. 1,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తోంది.ఇప్పటికే బ్యాంకు ద్వారా మూడు నెలలు డబ్బు డ్రా చేయని వారి పెన్షన్లు నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు గుర్తు చేశారు. పేస్ రికగ్నిషన్ చేయలేకపోయిన అర్హుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనారోగ్యం, వలసలు వంటి కారణాలతో రికగ్నిషన్‌కు హాజరు కాలేకపోయిన వారికి మినహాయింపులు ఇవ్వాలి. లేకపోతే ప్రత్యామ్నాయ పద్ధతులు చేపట్టాలి. అర్హులు బాధితులుగా మారే పరిస్థితి తలెత్తితే ఉవ్వెత్తున ఉద్యమ పోరాటం చేస్తామని జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

## మృతిచెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

- మంత్రి సభకు తరలిన భవన నిర్మాణ కార్మికులు
- ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్
- చిన్నకోడూరు మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ



మంత్రి సభకు తరలిన కార్మికులు

**చిన్నకోడూరు/సిద్దిపేట, జూలై 28 (తెలంగాణ పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ తరఫున భావన నిర్మాణరంగ కార్మికులకు న్యాయబద్ధంగా రావల్సిన బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని చిన్నకోడూరు మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసేందుకు మండల కమిటీ, 19 గ్రామ కమిటీల సభ్యులు సంఘటితంగా తమ గోడు వెల్లడించేందుకు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ కార్మికులకు నెలకు రూ.5వేల పింఛను ఇవ్వాలని కోరారు. ఇప్పటికే అనేక మంది కార్మికులు మరణించటంతో వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని, వారికి కార్మిక శాఖ తరఫున రావలసిన బెనిఫిట్స్ అన్ని సకాలంలో అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకోవడం లేదని, చిన్న చూపు చూస్తు న్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రతినిధులు ఉడుత ఐలయ్య, జేరిపోతు శంకరయ్య, కొలుపుల రాజు, చెప్యాల రాజమల్లు, పొన్నాల రాజు, బోనాల లింగం, జేరిపోతు రమేష్, రడం నర్సయ్య, రాగీరు కనకయ్య, పిల్లి శ్రీనివాస్, దర్శనాల కనకయ్య, గంగాధరి భూమయ్య, బత్తు రమేష్, మెట్ల లింగం, కామ నీలయ్య, కానుగుల తిరుపతి, మచ్చ రాజమల్లు, వడ్లూరి నర్సింలు, చౌడారం చిన్న మల్లయ్య, నిమ్మల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం



**ధర్మసాగర్ జూలై 28 (తెలంగాణ పత్రిక):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలో చిల్పూరు బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయానికి అతి సమీపాన వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం సోమలక్ష్మి దంపతులచే నిర్మించబడి రెండవ బాసర క్షేత్రంగా విరాజిల్లుతున్నటువంటి సరస్వతి మాత ఆలయ ఆవరణలో సంవత్సరం క్రితం నిర్మించబడిన సోమలింగేశ్వరాలయంలో శ్రావణ మాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని శివపార్వతుల1వ కల్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు ఎర్రోజు వీరన్నాచార్య సోమలింగేశ్వర ఆలయ అర్చకులు రామ బ్రహ్మాచార్య ఎర్రోజు విక్రమాచార్య కేశోజు నరేంద్ర ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి సోమవారం శివపార్వతుల కళ్యాణం ఆలయంలో జరుగునని కళ్యాణమునకు దాతలు స్పందించి తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం సోమలక్ష్మి దంపతులకుమారుడు కోడలు పుష్పక్ భవ్యశ్రీ మనువడు మనవరాలు హర్షిల్ జిస్విక శివపార్వతుల కళ్యాణ మహోత్సవ దాతలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బేతుపల్లి లిఫ్ట్ వద్ద ఎన్టీఆర్ కెనాల్ ద్వారా

- నీటిని పాడి పంటలకు విడుదల చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జులై 28 (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి మండలం, బేతుపల్లి ఎన్టీఆర్ కెనాల్ వద్ద సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ నీటిని పాడి పంటలకు విడుదల చేశారు. ఎన్టీఆర్ కెనాల్ నీటిని వేంసూరు మండలంలోని 59 చెరువులకు నీటిని విడుదల చేశారు. ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూరు మండలంలో 59 చెరువులకు నీటి అనుసంధానంతో ఎన్టీఆర్ కెనాల్ నీటి ద్వారా సత్తుపల్లి, వేంసూరు మండలంలోని రైతన్నల పాడిపంటలకు నీరు పుష్కలంగా అందుతుందని రాగమయి దయానంద్ తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా , ఎన్టీఆర్ కెనాల్ ద్వారా సత్తుపల్లి నియోజకవర్గం లోని పాడిపంటలకు నీరు సమయానికి రైతన్నలకు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మలకి, పొంగులేటికి ముఖ్యం గా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకి రైతు సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కెనాల్ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని, అందుకు సంబంధించినటువంటి ఎస్టిమేషన్, పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిపారు. రైతు పాడిపంటల మట్టి రోడ్డు మార్గమును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, సత్తుపల్లి మండలం కిసాన్ అధ్యక్షులు కంచర్ల రమేష్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, సత్తుపల్లి మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాకర్లపల్లి ప్రజలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ట్రాఫిక్ సమస్యలు స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, జులై 28 (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి బస్టాండ్ ఇన్ గేట్ ప్రాంగణం నుండి ట్రాఫిక్ సిగ్నల్ వరకు గల ట్రాఫిక్ ఇబ్బందులను సోమవారం ప్రజా శ్రామికురాలు, జనం కష్టాల్లో నుంచి పుట్టిన నాయకురాలు, ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిన అమ్మ ,ఎమ్మెల్యే రాగమయి దయానంద్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి వెంటనే వాహన ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ కాకుండ తగు చర్యలు, తక్షణ చర్యలు చేపట్టాలి అని ఆదేశించారు. సత్తుపల్లి లో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరక్కుండా స్వయంగా సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే కు సత్తుపల్లి పట్టణ ప్రజలు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం


# ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి

- చింతల నందకిషోర్ నేతృత్వంలో ఆర్‌టీవో ఎదుట బీఎంఎస్ ఆందోళన
- లాగిన్ వ్యవస్థలో అవకతవకలు తొలగించాలి







హైదరాబాద్, జూలై 28 (తెలంగాణ పత్రిక ):రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ ఆటో, టాక్సీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఆర్‌టీవో కార్యాలయం ఎదుట సోమవారం భారీగా ఆందోళన జరిగింది. చింతల నందకిషోర్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసన సందర్భంగా ఆర్‌టీవో జాయింట్ కమిషనర్ చే. శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు.వినతిలో పేర్కొన్న ప్రధాన డిమాండ్లు ఇవే:ఽ

- ఇప్పటివరకు షోరూం యాజమానులు, డీలర్లు, ఫైనాన్స్ సంస్థలు చేసిన లాగిన్లను రద్దు చేయాలి. ఇకపై అన్ని లాగిన్లు ఆర్టీవో అధికారుల సమక్షంలోనే జరగాలి.
- కొత్త ఆటోలను కనీసం ఐదు సంవత్సరాల వరకు ఇతరులకు విక్రయించకుండా ఉత్తర్వులు జారీ చేయాలి.
- అధిక ధరలకు ఆటోలను బ్లాక్లో విక్రయిస్తున్న షోరూములు, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారి అనుమతులను రద్దు చేయాలి.
- అర్హులైన ఆటో డ్రైవర్లకు నేరుగా ఆటోలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలి.
- ఆటో డ్రైవర్లకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో వాహనాలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలి.

ఈ ఆందోళనలో చింతల నందకిషోర్‌తో పాటు పెంటయ్య గౌడ్, హబీబ్, సైదులు, శ్రీధర్ రెడ్డి శంకర్, శ్రీనివాస్, సంతోష్, ఫరీద్, గిరిరాజు, కిషన్, జగదీష్, నరేందర్, సలీం, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

- చిన్నంబావి మండల బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి




చిన్నంబావి మండలం: కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ మండల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు జటప్రోలు గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి అక్కడి సభలో ఎన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారో చెప్పాలని అన్నారు. కేవలం కేసిఆర్ ను తిట్టడం తప్ప ఒక హామీ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.తాలూకాలోని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని,మీరు అధికారంలోకి వచ్చాక ఒక్క పని చేయలేదన్నారు.అతి తక్కువ టైం లో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న పార్టీ,నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని,మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 98జీఓకు సంబంధించి 214 మందికి ఉద్యోగాలు ఇప్పించాలని మేము ఫైల్ తయారు చేయించాము. మీరు ఆ ఫైల్ ఆదారితంగాఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదుఅధికారం మీ చేతుల్లోవుంది కదా రెండువందల పద్నాలుగు మందితో పాటు అదనంగా ఉద్యోగాలు ఇప్పించవచ్చు కదా అని అన్నారు. ఏదైనా సమస్యతో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇది ఎంతవరకు కరెక్ట్, మా కార్యకర్తలను అకారణంగా వేధించి కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు.అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.చిన్నమారూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలపై దాడి జరిగితే మరి ఇంతవరకు ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదు అని ప్రశ్నించారు. అదేవిధంగా బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి ఇన్ని రోజులు కావస్తున్న నిందితులను ఎందుకు పట్టుకోలేదు అని ప్రశ్నించారు. అధికారులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారన్నారు. మీకు నిజంగా అభివృద్ధి చేయాలంటే ఇదే ఉమ్మడి జిల్లాలోని అలంపూర్ తాలూకా గుందిమల్ల నుంచి చిన్నంబావి మండలం వెలటూరు దాకా బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలా గ్రామాల్లో సిసి రోడ్లు అభివృద్ధి పనులు మరియు వేశామని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం చేశారని ప్రశ్నించారు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయాయి ఇప్పటికే మీ పాలన ఏంటో ప్రజలకు అర్థమైంది కచ్చితంగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు. అలాగే ఆగస్టు 1వ తారీకు లోపు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య చేసిన దోషులను పట్టుకోకపోతే చిన్నంబావి మండలం నుంచి ఎస్పీ కార్యాలయం, అటునుంచి డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.అదే విధంగా మహిళ ప్రజా ప్రతినిధులను మహిళలని కూడా చూడకుండా ఎన్నో అవమానాలకు ఇబ్బందులకు గురి చేశారు అయినా కూడా అన్ని ఓర్చుకొని భరిస్తున్నామని అన్నారు.మండలంలోని ప్రతి గ్రామానికి సంబంధించిన కార్యకర్తలుఅందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థ ఎన్నికలలో అన్ని స్థానాలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమమాలు చేపట్టిన ఎన్నో పథకాలు తెచ్చిన కూడా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వపు మోసపూరిత ఆరు గ్యారంటీలను నమ్మి వారికి ఓటు వేసి గెలిపించారు. కానీ గెలిచిన అతి తొందరలోనే పథకాలన్ని మాయమయ్యాయని ఒక్క ఉచిత బస్సు మినహాయిస్తే ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అనతి కాలంలోనే ప్రజల్లో తిరుగుబాటుపొందిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే,రాష్ట్ర ప్రజలు స్థానిక ఎన్నికలలో ఖచ్చితంగా బిఆర్ఎస్ కే పట్టం కడతారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కావొద్దు. ఎన్ని అక్రమ కేసులకు గురిచేసిన భయపడవద్దు న్యాయం ఎప్పుడూ మనకు అండగా ఉంటుందన్నారు.మూడేళ్ల తర్వాత తిరిగి అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ వస్తుందని అంతవరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ప్రతి గ్రామాన గులాబీ జెండా ఎగరవేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు తో పాటు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరావమ్మ, ఉమ్మడి వీపనగండ్ల మండలాల వ్యవహారాల ఇంచార్జ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పుష్పలత ,మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షురాలు తగరం లక్ష్మి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మద్దిలేటి, మండలంమాజీ కోఆప్షన్ కాజాపాషా,బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గజ్జఈదన్న యాదవ్, రామన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి, తిరుపాలు, నందిరాజేశ్వర్ రెడ్డి, రాజు రెడ్డి, దేగ శేఖర్ యాదవ్, ఈశ్వరయ్య, వెంకట్రామారెడ్డి,ఆనంద్ యాదవ్,తగరం కురుమయ్య,వడ్డేమాన్ రామకృష్ణ,శాలయ్య,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచులు గ్రామాల పార్టీ అధ్యక్షులు యువ నాయకులు జె వి కె నా యు డు, మహేందర్ రెడ్డి ,కేశిరెడ్డిదినేష్, సుమంత్, సాయి, గోపా లకృష్ణ,విజయ్ తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేవునిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో బ్యాగులు పంపిణీ

- కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో







తెలంగాణ పత్రిక జూలై 28 : బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ నిరుపేద కుటుంబంలోని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత స్థాయికి ఎదగాలని ఒక మంచి సంకల్పంతో సేవాభావంతో విద్యార్థులకు ఉచితంగా కనీస సౌకర్యార్థం కొరకు కావలసిన స్కూల్ బ్యాగ్లను కోట గిరి పోతంగల్ మండల అధ్యక్షులు వేముల నవీన్ ప్రకాష్ పటేల్ చేతుల మీద అందించారు. ఈ కార్యక్రమంలో భాగం గా కోటగిరి మండల కేంద్రంలంలోని రాంపూర్, ఎక్లాస్ పూర్, ఏక్లాస్ పూర్ క్యాంప్, కొత్తపల్లి దేవుని గుట్ట తండా, వల్లభా పూర్, యాద్గాపూర్,ఎక్లాస్ పూర్ క్యాంపు గుమ్మడి ఫౌండేషన్ ఆశ్రమంలో అంగన్వాడి సెంటర్లో మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ బుక్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెన్నెల బిజెపి సీనియర్ నాయకులు మార్కెలి ప్రకాష్ పటేల్ కోటగిరి బిజెపి మండల అధ్యక్షులు ఏమూల నవీన్ కోటగిరి మండల సీనియర్ నాయకులు సాయిలు, మేకల గంగాధర్, మధు, హనుమంతు, కృష్ణ, మామిడి సాయిలు, రోషన్, భూమయ్య, రవి, రామరాజు, రాజాగౌడ్ బీజేపీ కార్యకర్తలు బిజెపి రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ నాయకులు కార్యకర్తలు గ్రామ యువకులు హలవత్ రవి నేనావాత్ రాంచందర్ మెగావత్ రమేష్ రవి అంగన్వాడి టీచర్ సునీత ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల రణభేరిని విజయవంతం చేయాలి



- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు: వెంపటి వెంకటేశ్వరరావు

మఠం పల్లిబీ జూలై 28 (తెలంగాణ పత్రిక):ఆర్యవైశ్య రణభేరిని విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ఆర్యవైశ్య సంఘ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలని ఆగస్టు 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించు ఆర్యవైశ్య రణభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆర్యవైశ్య రణభేరి పోస్టర్ స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి గరిణె శ్రీధర్ ,ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, మహాసభ అధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కుక్కడపు రామారావు,మఠంపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కండె వెంకన్న, ముత్త వెంకటేశ్వర్లు ,బొగ్గవరపు రాధాకృష్ణమూర్తి ,వంగవీటి వేణుగోపాలరావు ,వంగవీటి చిన్న రామారావు ,నాగశేషు ,ఉస్తే పల్లి ఆంజనేయులు,
ఆత్కూరి శ్రీరాములు, పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




కొత్తగూడెం ఆర్ సి జూలై 28 (తెలంగాణ పత్రిక) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు ,కులా లకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. సోమవారం ,జగన్నాధపురం పంచాయతీ కార్యాలయంలో,పిసా గ్రామసభ, నిర్వహిం చారు. జగన్నాధపురం గ్రామంలోని లిక్కర్ షాపు కాల పరిమితి ఆగస్టులో ముగు స్తుండగా 2025-26 సంవత్సరమునకు తిరిగి లిక్కర్ షాప్ ఏర్పాటు చేయుటకు పిసాగ్రామసభ, ఏర్పాటు చేసి ఈ నెల 31వ తేదీకి తిరిగి వాయిదా వేశారు. ఈ సందర్భంగా, కొత్వాల, మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సై శ్రీమతి సరిత, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పెసా కమిటీ సభ్యులు బానోతు కుమార్, ధర్మ సోత్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ధర్మ సోత్ సేవియా, బాబురావు, వెంకటేష్, బిచ్చ, బానోతు బాలాజీ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ట్యాబ్ లు ఇవ్వాలి

- మరిపెడలో సిఐటియు జిల్లా మహాసభలు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



డోర్నకల్ జూలై 28 (తెలంగాణ పత్రిక) :2018లో ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వలన అంగన్వాడీ టీచర్లు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ట్యాబ్ లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రాజెక్టు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ ఫోన్ లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల అంగన్వాడీ టీచర్లతో పాటు లబ్దిదారులు పలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ పరిరక్షణకై పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణకై ధ్యేయంగా పోరాడుతున్న సీఐటీయూ జిల్లా మహాసభలు అక్టోబర్ లో మరిపెడ కేంద్రంలో జరుగనున్నాయని,
కార్మిక వర్గం సహ కరి ంచి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్య క్షు లు ఏసుమళ్ళ సంపూర్ణ, ప్రాజెక్టు కార్యదర్శి సమ్మెట లలిత, వివిధ సెక్టార్ లీడర్లు జ్యోతి, రమ, కళమ్మ, విజయకుమారి, కవిత, మంగమ్మ, రజిత, ఉమ, చంద్రకళ, నీరజా తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో గోదేవి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

- 150 స్టీల్ బిందలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ట్రస్ట్ ద్వారా స్థానికులకు అందజేత





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 28 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయం ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మొదటి సోమవారం రోజున జరిగే గోదేవి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అదే తరహాలో ఈ ఏడాది ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తండ్రి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మదన్ మోహన్ రావు ట్రస్ట్ ద్వారా 150 స్టీల్ బిందెలను స్థానిక ప్రజలకు వితరణగా అందజేశారు

# వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి

- డాక్టర్ గుగులోతు రవి నాయక్



డోర్నకల్ జులై 28(తెలంగాణ పత్రిక) :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఎల్లారిగూడెం గ్రామం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరం లో మొత్తం 40మంది పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.డాక్టర్ రవి మాట్లాడుతూ వర్ష కాలంలో దోమల ద్వారా వ్యాపించే, వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు, బోధకాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో సోమ్లాల్ పల్లె దవాఖాన సిబ్బంది తరణి హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,సుదర్శన్, ఆచార్యులు, కార్యదర్శి లెనిన్,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య ఏ ఎన్ ఎం ఎస్ లు విజయ, ఆశాలు గణిత, మాధవి, రాహేల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభానికి కారు ఢీకొని ఒకరి మృతి

- ఇరువురికి తీవ్ర గాయాలు
- ఎస్సై నారాయణ గౌడ్



చిన్న,శంకరంపేట జూలై 28 (తెలంగాణ పత్రిక) :విద్యుత్ స్తంభానికి కారు ఢీకొని పల్టీ కొట్టి వరి పొలంలో పడగా కార్లో ఉన్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపినట్లు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ నుండి చేగుంట వైపు వెళుతున్న ఎర్టిగాకారు టీఎస్ 10 ఈ బి 6336 మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా 33 కెవి కరెంట్ స్తంభానికి ఢీకొనగ అందులో ఉన్న చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కర్రే జస్వంత్(18) అక్కడికక్కడే మృతి చెందాడు అలాగే అచ్చంపేట గ్రామానికి చెందిన మత్తడి రమేష్,రుద్రారం గ్రామానికి చెందిన చాకలి రాముకు తీవ గాయాలతో ఉండగా వీరిని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని తండ్రికర్రే రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ కార్మిక సదస్సుకు జగిత్యాల జిల్లా నాయకులు




గొల్లపల్లి జూలై 28(తెలంగాణ పత్రిక :స్విట్జర్లాండ్ లోని జెనీవా కేంద్రంగా పనిచేసే బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) అనే అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య భారత విభాగం అనుబంధ సంఘాల వార్షిక సమావేశానికి జగిత్యాల కేంద్రంగా పనిచేస్తున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కు ఆహ్వానించారుఈనెల 29 నుంచి 31 వరకు ఉత్తర్ ప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగే బిడబ్ల్యూఐ నేషనల్ విమెన్స్ కమిటీ సమావేశానికి మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, ఇండియన్ అఫిలియేట్స్ కౌన్సిల్ సైండ్ల రాజిరెడ్డి లు ప్రవాసి మిత్ర ప్రతినిధులుగా పాల్గొనున్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సన్మానించిన బీసీ ఐక్యవేదిక



**కొత్తగూడెం ఆర్ సి జూలై 28 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సుజాతనగర్ ( ) స్థానిక ఎన్నికల్లో బీసి లకు అండగా నిలవాల్సిన భాధ్యత అందరిపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లోని వారి స్వగృహంలో హ కలసిన బీసీ ఐక్యవేదిక బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు నాగా సీతారాములును శాలువాతో సత్కరించి, పూల బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపుకు అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య, బీసీ జిల్లా అధ్యక్షులు పిఏ ప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగాని శ్రీనివాస్ యాదవ్,బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, కొత్తగూడెం పట్టణ సెక్రటరీ మహంకాళి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షుడిని పరామర్శించిన మండల అధ్యక్షుడు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 28 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని 67 బూత్ అధ్యక్షులు రాకేష్ నానమ్మ ఇటీవల పరమపదించగా నేడు వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు కోడె రమేశ్ పరామర్శించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శులు మల్లేశం యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు మోహన్ సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ బాసవేణి సత్యనారాయణ శ్రీనివాస్ చారి మహేష్ యాదవ్ ప్రసాద్, పుల్య నాయక్ రేపాక రాజు, నరేష్, దేవరాజు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉపసర్పంచ్ కలిసి సన్మానించారు



**తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా :** ప్రతినిధి బాబు జూలై28 రాయికోడ్ మండల నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మహిబాత్ పూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్ పటేల్, నాయకులు వెంకన్న,కలిసి ఎస్సైకి సన్మానించడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి అంత్య క్రియలకు ఆర్థిక సహాయం



**రాయికల్ జూలై 28(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని కోరుట్ల క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు పక్కన గల శిథిలావస్థలో ఉన్న ఇంటిలో కుటుంబ సభ్యులతో జాం గీర్ అద్దెకు నివసిస్తున్నాడు. ఆదివారం రోజున మరణించిన జాంగీర్ దహన సంస్కారాలు చేసేందుకు ఖర్చులకు దాతల కోసం ఎదురు చూడగ విషయం తెలుసుకొని స్పందించిన జగిత్యాల వాసి జంగిలి కిషోర్, రాయికల్ కు చెందిన సామాజిక కార్యకర్త ముస్తాక్ అహమ్మద్ మున్ను స్పందించి నాలుగు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## ప్రకృతి పరిరక్షణ దినోత్సవం రోజు మొక్క నాటిన విశ్వామిత్ర చౌహాన్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 28 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని రేగళ్ల వెళ్లే మార్గంలో ఉన్న అడవుల్లో ప్రకృతిలో భాగమైన పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ సీడ్ మాన్ హరినాథ్,తో కలిసి ఎర్రచందనం మొక్కలు నాటారు అనంతరం తాము వేసవిలో అడవుల నుండి సేకరించినటువంటి గింజలను ఇటీవల వర్షాకాలంలో అడవుల్లో చల్లడం జరిగింది ఆ విత్తనాల నుండి మొలకెత్తినటువంటి మొక్కలను పరిశీలించారు కొన్ని వేల గింజల మొలకలు వచ్చాయి వాటిని చూస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ ప్రకృతి నుండి మనం ఏం తీసుకున్నామో తిరిగి ప్రకృతికి మనం అదేవిధంగా ఇవ్వాలని అన్నారు మానవ మనుగడ ప్రకృతితో మామేకమై ఉందన్నారు సమస్త జీవులకు ప్రకృతి జీవనాధారం అని ప్రకృతిని రక్షిస్తేనే మనం రక్షింపబడతాం అని అన్నారు ప్రకృతిలో భాగమైనటువంటి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలన్నారు.

## ప్రతి గీత కార్మికుడు ఈత మొక్కలు నాటాలి



**మునగాల - ప్రతినిధి, జూలై 28, (తెలంగాణ పత్రిక) :**మునగాల మండలం రేపాల, నేలమర్రి గ్రామాల్లో అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఈత మొక్కలు నాటారు. ప్రతి గీత కార్మికుడు ఈత మొక్కలు నాటాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ పెట్టుకున్న ఈత చెట్ల పెంపకం లక్ష్యంలో భాగంగా గ్రామంలో ఈత మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, ఎక్సైంజ్ శాఖ ఎస్ఐ రామ కృష్ణ, ఎపిఓ శైలజ, సెక్రటరీ బ్రాహ్మారెడ్డి, గీత కార్మికులు పాల్గొన్నారు.

## దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం



**నంగునూరు, జులై 28(తెలంగాణ పత్రిక):**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం లభించింది. హైదరాబాద్ లోని డీఐఎంసీ డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలు కులకర్ణి రమాదేవి, ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పొర్ల వేణుగోపాల్ చేతులు మీదుగా కవి, రచయిత, బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్ ను సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను అక్షర కణిక పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన, గిరిజ రాణి, సాయి ప్రవంతి జాదవ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 272 సర్వే నంబర్ లో రిజిస్ట్రేషన్లన్నీ రద్దు చేయాలి

- బాధ్యులైన సబ్ రిజిస్ట్రార్లందరిపై చర్య తీసుకోవాలి.
- జిల్లాలోని ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరపించాలి
- సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్.



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 28:**కరీంనగర్ జిల్లా కొత్తపల్లి హవేలి రెవెన్యూ పరిధిలోని 272 సర్వే నంబర్ లో ఉన్న 24.24 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని, చట్ట విరుద్ధంగా చేసిన అన్ని రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని,బాధ్యులైన సబ్ రిజిస్ట్రార్లందరిపై చర్యలు తీసుకోవాలని,జిల్లాలోని ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లిలోని మెడికల్ కాలేజీ ఎదురుగా అత్యంత విలువైన భూములను ప్రభుత్వం కాపాడాలని ఈ సర్వే నంబర్ ను పూర్తిగా ప్రొహిబిటెడ్ లిస్టులో చేర్చినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా గత పాతికేళ్లుగా సబ్ రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని, ప్రభుత్వ,అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లందరిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ భూమి విలువ రూ.200 కోట్లకుపైగా ఉంటుందని,ఈ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఇలా ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ జాబితాలోని సర్వే నంబర్లలోని భూముల రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,ఈ సర్వే నంబర్ లో కేవలం 9 డాక్యుమెంట్లను మాత్రమే రద్దు చేయడం సరికాదని,ఆ సర్వే నంబర్ లో రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లన్నింటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో కొంతమంది పేరు, పలుకుబడి ఉన్నవాళ్లను అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సబ్ రిజిస్ట్రార్ ను సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకుంటే సరిపోదని,సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అందరిపై చర్యలు తీసుకోవాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండండి

- బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 28:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, మండలంలోని నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ విజయం కొరకు నాయకులు , కార్యకర్తలు తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగాలన్నారు. ఎన్నికల కోసం బూత్ కమిటీని సన్నద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గంగా డి కృష్ణారెడ్డి ఈ సంద ర్భంగా పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇన్చార్జులు కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం కరపత్రం విడుదల






**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఆత్మీయ సన్మాన మహోత్సవ కరపత్రాన్ని సోమవారం రోజున విడుదల చేశారు అనంతరం మాదిగ ఐక్యవేదిక మండల నాయకులు బరుకుటం తిరుపతి మాట్లాడుతూ జిల్లా సమస్త మాదిగల ఆధ్వర్యంలో 30 వ తేదీన సిరిసిల్లలో జరగబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనం తోపాటు రాష్ట్రంలో ఉన్న మాదిగ ఎమ్మెల్యేలు మంత్రుల ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం యొక్క పోస్టర్ ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు ఈ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుండి మాదిగ కుల బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుదపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య వేదిక మండల నాయకులు బరుకుటం తిరుపతి ఇరిగి సందీప్ ఇరిగి పరశురాములు ఎర్రోళ్ల శ్రీహరి బండమీద దేవయ్య శనగరపు శ్రీనివాస్ ప్రవీణ్ రాజు తిరుపతి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కోదండ రామాలయంలో ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవం



**నర్సంపేట జులై 28 తెలంగాణ పత్రిక శ్రీ కోదండ :**రామాలయంలో ధర్మాచార్య చల్లా వెంకట్ రెడ్డి శోభారాణి దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ జినుకల సురేష్ వారి ఆధ్వర్యంలో వికాస తరంగిణి వారి సౌజన్యముతో శ్రీ నీలా దేవి ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్రం పురోహితులు ఎస్వీ. శ్రీనివాస స్వామి, రంగనాధ స్వామి, కృష్ణ చైతన్య వార్ల మధ్య విశ్వక్సేన ఆరాధన గోదా అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేష వస్త్ర అలంకరణ తోపాటు వచ్చిన భక్తుల అందరికి అర్చన చేశారు, అశోక నగర్ మహిళ భక్తులు విటి సభ్యులు వడిబియ్యం సమర్పించారు, వికాస తరంగిణి సభ్యులు మహిళలు తోలుత శ్రీ విష్ణు, లక్ష్మి, శ్రీకృష్ణా, రంగనాధ శ్రీ గోదా నీలా దేవి శత నామార్చన, ముప్పది తిరుప్పావై పాశురాలు అనుసంధించారు, ఆనంతరం ఆలయము చుట్టూ గోదాదేవి పల్లకి సేవ మహిళలు విటి సభ్యులచే ఉయ్యాల జంపాల పాటలతో కనుల విందుగా చేశారు, ఆనంతరం తీర్ధ ఘోస్టి తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది ఇట్టి వేడుకలకు అశోక నగర్ గ్రామస్థులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు

## నూతన సి.ఐ గా ముత్యం రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన ఆదివాసి సంఘాల నాయకులు




**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జులై 28 :** ములుగు జిల్లా వెంకటాపురం మండల నూతన సి ఐ గా ముత్యం రమేష్ ను సోమవారం ఆదివాసి సంఘాల నాయకులు కలిసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సి ఐ కి మర్యాద పూర్వకంగా కలిసి సాల్వ కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. 5వ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులు,చట్టాలు, జీ.ఒ లను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత సోమరాజు,పూనెం రామచంద్రరావు,పర్శిక సతీష్ రేగ గణేష్,కనితి వెంకటకృష్ణ, గుర్రపు రామారావు,పసుపులేటి గిరిబాబు, తాటి లక్ష్మణ్, పాయం కృష్ణ, యాలం సాయి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జగిత్యాల విస్తరణ పనులను ప్రారంభించండి

- తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయండి
- కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన బండి సంజయ్
- రూ.113 కోట్లతో సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను అందజేసిన బండి సంజయ్
- ప్రజల అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకులన్నీ అధిగమించామన్న గడ్కరీ
- కమిటీ నివేదిక వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ
- త్వరలోనే సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడి



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 28:**దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఢిల్లీ లో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలసి విజప్తి చేశారు. కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులతోపాటు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ (సీఆర్ఐఎఫ్) మంజూరు అంశాలపైనా చర్చించారు. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం గత ఎన్నికలకు ముందే కేంద్రం రూ.2151 కోట్ల 35 లక్షల నిధులతో ప్రతిపాదనలు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయా ప్రతిపాదనలకు ఆమోదం పొందడంతోపాటు టెండర్ ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని అధికారులు నేటికీ టెండర్ ప్రక్రియ ప్రారంభం కాని విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పిలిపించిన గడ్కరీ అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం ఆయా అడ్డంకులన్నీ అధిగమించి నివేదికను కమిటీకి పంపించామని తెలిపారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు.అనంతరం బండి సంజయ్ తెలంగాణలో పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) ను విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీంతోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. మొత్తం రూ.113 కోట్లతో కూడిన సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట%-%ఖాజీపూర్ రోడ్డులో భాగంగా మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణంతోపాటు గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి%-%పోతూర్ రోడ్డు విస్తరణ పనులు వీటిలో ఉన్నాయి. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులు విడుదలపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుంది

- ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలి
- ప్రజావాణిలో నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్







**వెల్దుర్తిమండల (ప్రతినిధి,జులై,28 (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ. ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

తెలంగాణ పత్రిక


## పింఛన్ పొందే ప్రతి ఒక్కరికి

# ఫేస్ రికగ్నిషన్ తెలంగాణ ప్రభుత్వం

**తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోగస్ పింఛన్లపై ఫోకస్ పెట్టింది. ఇకపై అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చూసేందుక తెలంగాణ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఇకపై పింఛన్ పొందే ప్రతి ఒక్కరికి ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 29నుంచి రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ దారుల ఫేస్ రికగ్నిషన్ నమోదు ప్రక్రియ మొదలుకానుంది. ఇందుకోసం సెర్ప్ సంస్థ, డీఆర్డీవోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాయి. బ్రాంచ్ పోస్టుమా స్టర్లకు అవసరమైన స్మార్ట్ ఫోన్లు, బయోమెట్రిక్ పరికరాలు పంపి ణీ చేయాలని సూచించగా,ఇవి అందుబాటులో లేకపోతే వారి స్వంత ఫోన్ల ద్వారానే యాప్ ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి పూర్తిగా అమలులోకి వచ్చిన తర్వాత అన్ని పోస్టాఫీసుల్లో చేయూత లబ్దిదారుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. దీని ద్వారా మృతుల పేర్లపై పింఛన్లు పొందే దుస్థితిని అరికట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

**వేలిముద్రలతో ఇబ్బందులు - ఫేస్ రికగ్నిషన్ పరిష్కారం..?**




వృద్ధుల వేలిముద్రలు సరిగ్గా పడకపోవడం వల్ల ప్రతినెలా చాలా మంది పింఛన్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు కొత్తగా తీసుకువచ్చిన ఫేస్ రికగ్నిషన్ విధానం వల్ల ఈ సమస్యలన్నీ తగ్గే అవకాశం ఉంది. ఒక్కోసారి మరణించిన లబ్దిదారుల పేర్లను తొలగించకపోవడం వల్ల కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది.

## ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా

# యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు



**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్ కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.

# జస్టిస్ యశ్వంత్ వర్మా కేసు

## సుప్రీంకోర్టు చర్యలు వివాదాస్పదం



**ఢిల్లీ:** దేశంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అందరూ భావిస్తారు. కానీ, ఢిల్లీ లోని ఓ హైకోర్టు జడ్జి నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైన ఘటన కేసు తీర్పు మాత్రం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మా సుప్రీంకోర్టు చర్యలను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది ఏం జరిగింది..జస్టిస్ యశ్వంత్ వర్మా ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న సమయంలో, ఆయన నివాసంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ సందర్భంగా ఆయన ఇంటిలో భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఘటన అనేక అనుమానాలకు, అవినీతి ఆరోపణలకు దారితీసిం ది. దీని పర్యవసానంగా, జస్టిస్ వర్మాను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ ఆరోపణలను పరిశీలిం చడానికి ముగ్గురు న్యాయమూర్తులతో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్ నివేదిక ఆధారంగా జస్టిస్ వర్మాను తొలగించాలని సిఫార్సు చేశారు.సుప్రీంకోర్టులో పిటిషన్జస్టిస్ వర్మా ఈ సిఫార్సును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో భారతదేశ సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ పిటిషన్ దాఖలు చేసిన తీరును తప్పుబట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన బెంచ్ ఈ పిటిషన్ దాఖలు చేయకూడదని తెలిపింది. మీ ప్రధాన సమస్య సుప్రీంకోర్టుతోనే ఉందని తెలిపింది. అలాగే, ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికను పిటిషన్‌తో జతచేయకపోవడంపై కూడా జస్టిస్ దత్తా అసంతృప్తి వ్యక్తం చేశారు.కపిల్ సిబల్ వాదనలుఈ కేసులో జస్టిస్ వర్మా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. రాజ్యాంగంలో న్యాయమూర్తిని తొలగించేందుకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, ఆ నిబంధనల ప్రకారం న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకముందే ఆయనపై చర్చ జరపడం సరికాదని వాదించారు. రాజ్యాంగం ప్రకారం, న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకుండా పార్లమెంటులో కూడా చర్చించడం నిషేధమన్నారు.రాజ్యాంగ విరుద్ధమని..అలాంటప్పుడు, ఈ విధంగా బహిరంగంగా చర్చలు, మీడియా ఆరోపణలు, న్యాయమూర్తులపై విమర్శలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిబల్ పేర్కొన్నారు. అలాగే, నగదు జస్టిస్ వర్మా ఇంటిలోని అవుట్‌హౌస్‌లో లభ్యమైందని, అది జడ్జికి చెందినదని ఎలా నిర్ధారించగలమని ప్రశ్నించారు. దీనికి జస్టిస్ దత్తా, పోలీసులు, ఎఫ్ఐఆర్, సిబ్బంది అంతా అక్కడ ఉన్నారు, నగదు లభ్యమైందని సమాధానమిచ్చారు. సిబల్ మాత్రం, జడ్జి సిబ్బంది అక్కడ లేరని, ప్యానెల్ నివేదిక విశ్వసనీయం కాదని వాదించారు.

## కొత్త రేషన్ కార్డుదారులందరికీ

# ప్రభుత్వ పథకాలు అందజేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక)**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి అర్హులైన ప్రతిఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఇప్పటికే జిల్లాల్లోని అర్హులను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం,కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసే ప్రక్రియను చేపట్టింది.

తాజాగా రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అమలు చేస్తున్న వివిధ గ్యారంటీలను కొత్త రేషన్ కార్డుదారులకు కూడా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం పథకాలు అందించేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ప్రతి పథకంతో పాటు ఆరోగ్యశ్రీ కింద చికిత్సకు కూడా రేషన్ కార్డు తప్పనిసరి కావడంతో కొత్తగా కార్డులు పొందుతున్న వారికి ప్రభుత్వ పథకాలు అందేలా యాక్షన్ ప్లాన్‌ను రేవంత్ ప్రభుత్వం రెడీ చేస్తుంది. రాష్ట్రంలో ఇంతకుముందు 9.10లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండగా,2.84కోట్ల మంది వివిధ స్కీమ్ ల కింద లబ్ధిదారులుగా ఉన్నారు. అయితే,ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్తగా 3.50లక్షల కుపైగా రేషన్ కార్డులు మంజూరు చేసింది. మొత్తంగా ఏడు లక్షల కుటుంబాలకు కొత్తగా కార్డులు ఇవ్వనుంది. వీటికింద దాదాపు 30లక్షల మందికిపైగా లబ్ధిదారులు ఉంటారని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు వీళ్లందరికీ ప్రభుత్వ గ్యారంటీలు ,ఆరోగ్యశ్రీ అందేలా రేషన్ కార్డులతో అనుసంధానించనున్నారు. కొత్త రేషన్ కార్డుదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మీ, చేయూత




తదితర పథకాల కోసం వీళ్ల నుంచి దరఖాస్తులను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

త్వరలోనే ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వాళ్ల వివరాలను నమోదు చేయనున్నారు. తద్వారా లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిసింది. కొత్తగా రేషన్ కార్డులు పొందినోళ్లు ఆరోగ్యశ్రీ పథకం ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి జాప్యం లేకుండా చూసేందుకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఇప్పటికే స్పెషల్ సెల్ ఏర్పాటు చేసింది. ఈ సెల్ కొత్త లబ్ధిదారుల వివరాలను క్రోడీకరించి,వారికి ఆరోగ్య శ్రీ సేవలను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటుంది.

# నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఫ్యామిలీ



**జార?ండ్ :** సెల్ఫీ పిచ్చి ఓ కుటుంబాన్ని ప్రమాదంలోకి నెట్టింది. సెల్ఫీ తీసుకునే క్రమంలో ప్రమాదవశాత్తూ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. అప్రమత్తమైన స్థానికులు, మత్స్యకారులు వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. జార?ండ్ లోని ధన్‌బాద్ సమీపంలో గల ప్రసిద్ధ భటిండా జలపాతం వద్ద జరిగిందీ ఘటన. వివరల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్ జిల్లాకు చెందిన ఓ కుటుంబం భటిండా జలపాతం సందర్శనకు వెళ్లింది. అక్కడ జలపాతం వద్ద సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ మహిళ ప్రమాదవశాత్తూ జారి నీటిలో పడిపోయింది. అప్రమత్తమైన భర్త, పిల్లలు ఆమెను రక్షించేందుకు వెంటనే నీటిలోకి దూకేశారు. ఇదీ చదవండి.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహంజలపాతం వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నలుగురూ మునిగిపోయి కొట్టుకుపోయారు. అక్కడే ఉన్న జాలర్లు వారిని గమనించి నీటిలోకి దూకి వారిని రక్షించడంతో ఆ ఫ్యామిలీ ప్రాణాలతో బయటపడింది. వారంతా ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పహల్గాం దాడికి అమిత్‌షా బాధ్యత తీసుకోవాలి: గౌరవ్ గొగోయ్

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. తొలుత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక చర్చలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ చర్చలో పాల్గొంటూ, జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో భద్రతా లోపాలకు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా బాధ్యత తీసుకోవాలన్నారు. భద్రతలా లోపాల నిందను లెఫ్టెనెంట్ గవర్నర్‌పై నెట్టేయండి సరికాదని పేర్కొన్నారు. టెర్రరిస్టులను ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదుపహల్గాం ఉగ్రదాడి జరిగి 100 రోజులైన తర్వాత కూడా ఆ దాడిలో పాల్గొన్న ఐదు గురు ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర వైఫల్యాన్ని గౌరవ్ గొగోయ్ ప్రశ్నించారు. ఘటన జరిగి ఇన్ని రోజులైనా ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం లేదన్నారు. 'మీ దగ్గర డ్రోన్లు, పెగాసస్‌లు, శాటిలైట్లు ఉన్నాయి. కానీ ఉగ్రవాదులను పట్టుకోలేక



పోయరు' అని నిలదీశారు. పాక్ నుంచి ఎలా పహల్గాం చేరారు ఆపరేషన్ సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ప్రకటనలో జమ్మూకశ్మీర్‌లో ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో విఫలమయ్యారని గొగోయ్ విమర్శించారు. పర్యాటకులను వాళ్ల ఎలా చంపారు? అని ప్రశ్నించారు. ఐదు గురు ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి ఎలా ఇండియాలో ప్రవేశిం చారు, వారు ఉద్దేశం ఏమిటనేది దేశ ప్రజలు తెలుసుకోవాలని అనుకుంటున్నారని అన్నారు. కాల్పుల విరమణపై ప్రధాని మాట్లాడాలిపాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీకరించిందో రక్షణమంత్రి కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు చెప్పాలని విపక్షాలు కోరుతున్నట్టు గొగోయ్ పేర్కొన్నారు. వాణిజ్య పరిణామాలు చూపించి ఇండియా, పాకిస్థాన్‌ను కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 26 సార్లు చెప్పారని, అసలు దీని వెనుక అసలు నిజం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం అందించకుండా ఐఎంఎఫ్‌ను ఎందుకు భారత్ అడ్డుకోలేకపోయిందని ప్రశ్నించారు.

# యూరోపియన్ యూనియన్‌తో భారీ

# వాణిజ్య ఒప్పందం డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

**అమెరికా:** యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఎట్టకేలకు వాణిజ్య ఒప్పందం కుదిరింది. తమ మధ్య భారీ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రకటించారు. స్కాట్‌లాండ్‌లోని తన గోల్ఫ్ రిసార్ట్‌లో ఈయూ ప్రెసిడెంట్ అర్సులా వాన్ డెర్ లెయన్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఈయూ అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై కనీస సుంకాన్ని 15 శాతంగా నిర్ణయించామని తెలిపారుఅమెరికా, ఈయూ దేశాల మధ్య ఒప్పందం కుదరడంతో వాణిజ్య యుద్ధ భయాలు తొలగిపోయాయి. ఆగస్టు 1 తరువాత ఈయూ ఉత్పత్తులపై 30 శాతం కనీస సుంకాన్ని విధించేందుకు గతంలో అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. వాణిజ్య ఒప్పందం కుదరడంతో ఈయూ దేశాలకు భారీ ఊరట దక్కింది. ఇది గతంలో ఎన్నడూ చూడని భారీ వాణిజ్య ఒప్పందమని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈయూ ఆటోమొబైల్, ఫార్మాసిటికల్ రంగాలు సహా అన్నిటి పైనా 15 శాతం సుంకం ఉంటుందని తెలిపారు. అమెరికా



నుంచి 750 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనాలను కూడా కొనుగోలు చేసేందుకు ఈయూ అంగీకరించిందని అన్నారు. అమెరికాలో మరో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ఈయూ సంసిద్ధత వ్యక్తం చేసిందని తెలిపారు. అమెరికా మిలిటరీ ఉత్పత్తుల కొనుగోలు కూడా ఈయూ అంగీకరించిందని అన్నారు. 27 సభ్య దేశాలున్న ఈయూ తరపున చర్చల్లో పాల్గొన్న ప్రెసిడెంట్ అర్సులా.. అమెరికాతో ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఎల్ఎన్జీ, చమురు, అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. రాబోయే మూడేళ్లల్లో ఈ కొనుగోళ్లు ఉంటాయని చెప్పారు. రష్యా ఇంధనాల నుంచి ఇతర వనరులపై మళ్లే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇది తమకు ఆమోదయోగ్యమైన ఒప్పందం అని మీడియాతో వ్యాఖ్యానించారు. స్థిరత్వం నెలకొంటుందని, ఇరు దేశాల్లోని వ్యాపారాలకు ఇది అవసరమని అభిప్రాయపడ్డారు. విమానాలు, కొన్ని రకాల రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర క్రిటికల్ ముడి సరుకులపై ద్వైపాక్షిక పన్ను రాయితీలకు కూడా అంగీకారం కుదిరినట్టు తెలిపారు. ప్రస్తుతం అమెరికా, ఈయూ మధ్య దాదాపు 1.6 ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం ఉంది.

## పది వేలు అప్పుగా ఇవ్వనందుకు

# వ్యక్తిని హత్య చేసిన సహెూద్యోగి




**న్యూఢిల్లీ:** పది వేలు అప్పుగా ఇవ్వనందుకు ఒక వ్యక్తిని సహెూద్యోగి హత్య చేశాడు. ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ వ్యక్తి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన సహెూద్యోగిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 42 ఏళ్ల సీతా రామ్ గత పదేళ్లుగా ఢిల్లీలోని ఛత్తర్‌పూ ర్‌లో ఉన్న ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో పని చేస్తున్నాడు. అతడు ఒంటరిగా అక్కడ నివసిస్తున్నాడు. కాగా, 47 ఏళ్ల చంద్ర ప్రకాష్ అదే ఫామ్‌హౌస్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సీతా రామ్‌ను అతడు పది వేలు అప్పు అడిగాడు. ఇవ్వకపోవడంతో వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో చంద్ర ప్రకాష్ ఆగ్రహించాడు. బండరాయితో మోది సీతా రామ్‌ను హత్య చేశాడు. ఆ ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహన్ని పడేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. అయితే, చంద్ర ప్రకాష్ కూడా కనిపించకపోవడంతో అతడిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పాలం ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నిం చగా పది వేలు అప్పు ఇవ్వనందుకు జరిగిన ఘర్షణలో సీతా రామ్‌ను హత్య చేసినట్లు ఒప్పుకు న్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# మానసిక ధైర్యమే కాపాడుతుందే

- రిపోర్టర్ ఖాజా పాషాను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిందే





**షాద్‌నగర్, జూలై 28 ( తెలంగాణ పత్రిక):**"ఎంత కష్టమైన పరిస్థితులైనా మానసిక ధైర్యమే మనల్ని నిలబెట్టుతుంది. మనలో ఆత్మవిశ్వాసం ఉంటే ఎలాంటి ప్రమాదాన్నైనా ఎదుర్కోవచ్చు," అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన లిజీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)లిను సోమవారం ఆయన పరామర్శించారు. శ్రీనగర్ కాలనీలోని జర్నలిస్ట్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ "వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఒక్క క్షణం నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీయొచ్చు," అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి,మీడియా మిత్రులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్,బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు, బాదేపల్లి గోపాల్ గౌడ్, తుప్పర రవీందర్, లింగారెడ్డి గూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నానో యూరియా అందుబాటులో ఉంచాలి

- ప్రభుత్వ నిబందల మేరకే దుకాణాలు నడపాలి.
- దుబ్బాక సహాయ వ్యవసాయ సంచాలకులు మల్లయ్య.



**దుబ్బాక, జులై28 (తెలంగాణ పత్రిక):**తొగుట మండల కేంద్రంలో దుబ్బాక సహాయ వ్యవసాయ సంచాలకులు మల్లయ్య సోమవారం డీలర్లకు నానో యూరియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు అందరూ నానో యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ యూరియా వలన కలిగే లాభాలను వివరించారు. డీలర్లు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బోర్డులు, రోజువారి అమ్మకం, రిజిస్టర్లు పెట్టాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే దుకాణాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, తొగుట మండల డీలర్లు పాల్గొన్నారు.

# యాదగిరిని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే



**దుబ్బాక, జూలై28 (తెలంగాణ పత్రిక):**తొగుట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన జంగిటి యాదగిరి అనారోగ్యంతో బాధ పడుతూ గచ్చిబౌలిలోని ఓమేగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం ఆసుపత్రిలో వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ తాజా మాజీ జెడ్పిటిసి యాదగిరి, టిఆర్ఎస్ నాయకులు వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఏఎంసి చైర్మన్



**గజ్వేల్, జులై 28,(తెలంగాణ పత్రిక):**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నిజం అవుతుందని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చినప్పటినుండి నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలుపు దిశగా నడిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోల ఉపేందర్, రెడ్డమైన రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల చివర అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి

- ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 28 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్ ( డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ ) చివరి అవకాశంగా ప్రభుత్వం మరో షెడ్యూల్డ్ ప్రకటించిందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీమతి.వి.విజయలక్ష్మి తెలిపారు.ఇంటర్ ఉత్తీర్ణత కలిగి డిగ్రీలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు చివరి అవకాశం కల్పిస్తున్నారని ఈరోజు నుండి ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వచ్చే నెల మూడో తారీఖున సీట్ల భర్తీ ఉంటుందని, ఆరో తారీకు వరకు కళాశాలలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో సంప్రదించగలరని పేర్కొన్నారు. కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కొరకు విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ తో అనుసంధానం చేసుకొని ఉండాలని, దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదో తరగతి మెమో, ఇంటర్ రెండవ సంవత్సర హాల్ టికెట్ నెంబర్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం 01- 4 -2025 తేదీ తర్వాత తీసుకొని ఉండాలని, పాస్పోర్ట్ సైజ్ ఫోటో వెంట తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

- జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విబేధాలు లేవు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



**మంగపేట,జూలై 28 (తెలంగాణ పత్రిక) :**బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటన చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మండలంలో కొత్తమల్లూర్ గ్రామంలో ఇటీవల వేడినీళ్లు పడి ఒళ్ళు కాలిపోయిన వర్షిత (12) ను మరియు మహిళా కార్యకర్తరాలు మాటూరి నిర్మల (37) ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారినీ పరామర్శించి 5 వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు అనంతరం రాజుపేట గ్రామంలో నూతన లక్ష్మి నరసింహ లాడ్జ్ నీ ప్రారంభించారు అదే విధంగా ములుగు యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్ వారి నూతన గృహానికి వెళ్లి బడిశా నాగరమేష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ పార్టీ లో విబేధాలు ఉన్నాయి అని కొంతమంది యూట్యూబ్ ఛానల్ ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు, ములుగు జిల్లాలో ఎలాంటి విభేదాలు లేవని అందరం కలిసిగట్టుగా పనిచేస్తున్నామని లక్ష్మణ్ బాబు అన్నారు కొంతమంది యూట్యూబ్ ఛానల్ వాళ్లు ప్రత్యర్థి పార్టీలు నాయకులు కలిసి ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని ప్రత్యర్థి పార్టీ నాయకులు కావాలని విభేదాలు సృష్టించాలని ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారు కావున బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరు నమ్మకండి అని అన్నారు రాబోయే స్థానిక సంస్థలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామానికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలని వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ తోట రమేష్ గుండేటి రాజుయాదవ్ బడిశా నాగరమేష్ యడ్లపల్లి నర్సింహా రావు కూనూర్ అశోక్ గౌడ్ కాకులమర్రి ప్రదీప్ రావు తాటికృష్ణ, తుమ్మ మల్లారెడ్డి కొమరం ధనలక్ష్మి చిలకమర్రి రాజేందర్,చిట్టీమల్ల సమ్మయ్య కర్రీ శ్యాంబాబు నూతిలకంటి ముకుందం గాదె శ్రీనివాస్ చారి పూజారి శ్రీనివాస్ సిద్దంశెట్టి లక్ష్మణ్ రావు దంతానపల్లి నరేందర్ యలవర్తి శ్రీనివాస్ కర్రీ శ్రీను నిమ్మగడ్డ ప్రవీణ్ రాజమల్ల సుకుమార్ చదలవాడ సాంబశివరావు ఎగ్గడి అర్జున్,రూప భద్రయ్య పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్...
- ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాదరెడ్డి...
- పాఠశాలకు కంప్యూటర్ టేబుళ్లు అందించిన పూర్వ విద్యార్థులు
- విద్యార్థులకు గుర్తింపు కార్డు తయారు చేయించి ఇచ్చిన ఉపాధ్యాయుడు








**నంగునూరు, జులై 28(తెలంగాణ పత్రిక):**ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు ఎన్నో రెట్లు మిన్న అని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాదరెడ్డి అన్నారు. 2009-10 విద్యా సంవత్సరంలో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఉన్నత పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణకు అవసరమైన నాలుగు కంప్యూటర్ టేబుళ్ళు, నాలుగు కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ తమ గ్రామ విద్యార్థులు చదువులో ముందు ఉండాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు కంప్యూటర్ టేబుళ్ళను, కుర్చీలను అందించడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో నాలుగు కంప్యూటర్లు ఉన్నప్పటికీ టేబుళ్లు లేకపోవడం వల్ల కంప్యూటర్లు ఇన్నాళ్లు వినియోగాలోకి రాలేదన్నారు. పూర్వ విద్యార్థులు టేబుళ్లను అందివ్వడంతో కంప్యూటర్ వినియోగంలోకి తెస్తామన్నారు. ఉన్నత పాఠశాల హిందీ పండిట్ (స్కూల్ అసిస్టెంట్) ఎం.రాజయ్య తన స్వంత ఖర్చులతో పాఠశాలలోని విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులను తయారు చేయించి ఇచ్చారని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు బండారి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఏటా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వివిధ సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధికి దోహదం చేస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ టేబుళ్లు అందివ్వడం అభినందనీయమని అన్నారు. పూర్వ విద్యార్థుల ప్రతినిధి పాలెపు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా తమకు తోచిన రీతిలో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దీంట్లో భాగంగానే ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ టేబుళ్ల అందించామని, ఆగస్టు 15వ తేదీ లోపు ప్రాథమిక పాఠశాలలో ఫ్యాన్లు అందిస్తామని చెప్పారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ టేబుళ్లను ప్రధానం చేసిన పూర్వ విద్యార్థులతో పాటు, విద్యార్థులకు గుర్తింపు కార్డులను తయారు చేయించి ఇచ్చిన హిందీ పండిట్ (స్కూల్ అసిస్టెంట్) రాజయ్య ను సన్మానించారు. ఈ సందర్భంగా నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ సృజనాత్మక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, భైరు సత్తయ్య, దుద్దెడ పరశురాములు, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, పూర్వ విద్యార్థులు పాలెపు శ్రీకాంత్, బట్ట ప్రశాంత్, కొలుపుల రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా వాడాలి

- భాస్వరం ఎరువులపై ఖర్చు తగ్గించండి








**నంగునూరు, జులై 28(తెలంగాణ పత్రిక):**భూమిలోని భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియాను వరి పంటలో వినియోగించి భాస్వరం ఎరువులపై చేసే ఖర్చును తగ్గించుకోవాలని తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. సిహెచ్. పల్లవి రైతులకు సూచించారు. తోర్నాల ఏరువాక కేంద్రం, అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముంద్రాయిలో సోమవారం భూమిలోని భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియాపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.సిహెచ్.పల్లవి మాట్లాడుతూ భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా భూమిలోని భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెస్తుందని అన్నారు. ఇది భూమిలో పేరుకు పోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులోకి తీసుకు వస్తుందని తెలియజేశారు. రెండు కిలోల పీఎస్బీ ని విత్తన శుద్ధి ద్వారా గానీ, నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా గానీ, ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ద్వారా గానీ ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చని తెలిపారు. దీనివల్ల భూమిలో పేరుకు పోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు.

## నారు కట్టలు ముంచే పద్ధతి

కిలో పీఎస్బీ లేదా 500 మిల్లీలీటర్లు పీఎస్బీ ద్రావాణాన్ని 20 నుంచి 25 లీటర్ల నీటిలో కలిపి మిశ్రమ ద్రావణాన్ని తయారు చేసుకోవాలని తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. సిహెచ్.పల్లవి చెప్పారు. ఎకరానికి సరిపడే నారు కట్టలను ఇరవై నిమిషాల పాటు ముంచాలని చెప్పారు. తర్వాత నాటు వేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

## ప్రధాన పొలంలో వాడే పద్ధతి

వంద కిలోల పశువుల ఎరువులో రెండు నుంచి మూడు కిలోల పీఎస్బీ లేదా ఒక లీటరు పీఎస్బీ ద్రావణాన్ని కలిపి ఒక ఎకరం పొలంలో చల్లుకోవాలని తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. సిహెచ్.పల్లవి రైతులకు సూచించారు. అనంతరం ముంద్రాయికి చెందిన రైతు సల్లారం దుర్గారెడ్డి పొలంలో ఫాస్ఫేట్ ను కరిగించే బ్యాక్టీరియా వినియోగంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, నాలుగు నెలల ఆర్ఏడబ్ల్యూఈపీ (గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం)లో భాగంగా సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల బాబూ జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు దాక్షాయని, అర్చన, గాయత్రి, హుమా నజమ్, సుమయ్య, అలేఖ్య రెడ్డి పాల్గొన్నారు.

# హైదారాబాద్ లోని డిఎస్ఎస్ భావంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ 7వ గిరిజన సలహా మండలి సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 28 :-**గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో బిటి రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు కొరకు ప్రణాళిక సిద్ధం చేసి వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు అనుమతులు వచ్చేలా చూడాలి అని అధికారులను కోరారు..గిరిజనులతో పాటు గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇచ్చివిదంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి అటవీ అధికారులు గిరిజన మరియు గిరిజనేతరులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు కోరారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలో ప్రతి క్లాసులో అదనంగా 20 సీట్లు పెంచాలి.అదేవిధంగా ఏవైతే ఇంటర్ వరకు ఉన్న గురుకులాలను అప్ గ్రేట్ చేసి డిగ్రీ మరియు పీజీ వరకు అప్ గ్రేట్ చేసే విధంగా ప్రణాళిక చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు అయ్యే విధంగా చేయాలి అని కోరారు..అదేవిధంగా మోడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కూడా అప్ గ్రేట్ చేయాలి అని కోరారుఅదేవిధంగా ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనాలు అందించాలి అని అధికారులకు కోరారు.మా బోథ్ నియోజకవర్గంలో కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయాలి అని అధికారులకు కోరారు.మా బోథ్ (గిరిజన) నియోజకవర్గనికి స్టసడిఎఫ్ లో నిధులు మంజూరు చేయాలి అని అధికారులకు కోరారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్యం అదేవిధంగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.కేసీఆర్ కిట్టు పంపిణీ పుణ ప్రారంభించిన మా నిరుపేద గిరిజన ఆదివాసీ బిడ్డలకు అందించాలి అని అధికారులకు కోరారు.అదేవిధంగా మా నియోజకవర్గంలో చాలా వరకు గిరిజన నిరుపేద కుటుంబాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి అది మీరు దృష్టి పెట్టుకొని కాస్త ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి అని అన్నారు. అదేవిధంగా అదిలాబాద్ జిల్లా లో గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయాలి యూనివర్సిటీ పాటు నా బోథ్ నియోజకవర్గంలో ప్రభుత్వ జనరల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు మోర్డైన విద్యా అందేవిధంగా అధికారులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు కోరారు.గిరి వికాసం పతకం కింద సాగు లో ఉన్న ప్రతి ఎకరాకు గిరి వికాసం పథకంలో గిరిజన రైతుకు నీళ్ళు కరెంటు అందించాలి అని అందించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి . అడ్లూరి లక్ష్మణ్ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి .సీతక్క,కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎమ్మెల్యే కోవా లక్ష్మి, గిరిజన శాఖ, ఇతర శాఖ ఉన్నత అధికారులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# సారంగాపూర్ మండలంలో పాడి పరిశ్రమను పరిశీలించిన జీవన్ రెడ్డి

**సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 28** :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడుతున్న రైతాంగాన్ని ప్రోత్సహించాలని భావనతో 2 లక్షల వరకు రుణమాఫీ కానీ రైతు భరోసా పంటకు 6000 రూపాయలు సమకూర్చడం కానీ సన్న రక వరి ధాన్యాన్ని ప్రోత్సహించడానికి మద్దతు ధర కల్పనతో పాటుగా ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ కల్పించడం ఇవన్నీ చేస్తున్నప్పటికీ కూడా రైతాంగానికి వ్యవసాయానికి తోడు పాడి పరిశ్రమ ప్రధానమని చెప్పక తప్పదు.పాడి పరిశ్రమ ప్రోత్సహించడానికి గతంలో విజయ డైరీ తదుపరి కాలంలో విజయ డైరీని మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ వారు చేపట్టడం జరిగింది. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు చేపట్టడం జరిగింది.ఆవు పాలు గేదే పాల రేట్ తగ్గిపోయింది ఫీడ్ కాస్ట్ పెరిగిపోయింది ఫీల్డ్ కాస్ట్ పెరుగుదల అనుగుణంగా ప్రొక్యూర్ మెంట్ కాస్ట్ పెరుగుతుందని భావిస్తాం కానీ ఫీడ్ కాస్ట్



పెరిగింది ప్రోక్యూర్ మెంట్ ధర తగ్గిపోయింది.దీనికి కారణం ఇతర రాష్ట్రాల నుండి పాలు ఇంపోర్ట్ చేసుకోవడం వారు విజయ డైరీకి కరీంనగర్ డైరీకి మన దగ్గరికి కంటే తక్కువ ధరకు పాల ఉత్పత్తి చేస్తున్నారు.దీనితో పాడి పరిశ్రమ రైతులు నిరాశకు లోను అవుతున్నారు.ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరకు అందిస్తున్నారో కెమికల్ పాల నాణ్యత సరిగా లేకపోవడం ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న పాలు ప్యాకెట్ రూపంలో వస్తున్నాయి ప్యాకెట్ల రూపంలో రావడంతోనే టెస్టింగ్ అనేది లేకుండా పోయింది. దాదాపు 50 శాతం పాలు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నాయి.ఇతర రాష్ట్రాల నుండి వచ్చే పాలు అడల్ట్రేషన్ పరీక్షలు చేయడం అవసరం బార్డర్ చెక్ పోస్ట్ ల ద్వారా ఫుడ్ అడల్ట్రేషన్ ద్వారా రాష్ట్రానికి ఉత్పత్తి అవుతున్న పాలను టెస్టులు చేయాలి.పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఇన్సెంటివ్స్ కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా భావించాలి.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విదంగా రైతాంగానికి ఏ విధంగా అయితే వరి ధాన్యానికి మద్దతు ధర అదనపు బోనస్ కల్పిస్తున్నాము అదే విదంగా పాడి పరిశ్రమ కూడా మద్దతు ధరను కల్పించాలని విజ్ఞప్తి చేస్తు న్నాను.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొం ద్ర రామచంద్రరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్,జూలై28(తెలంగాణ పత్రిక)** :కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.సోమవారంనాడు రెండవ బ్యాచ్ కోసం శిక్షణ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్‌లు, సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ,కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.



ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ నుండి ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్,లో ఈ-సమన్ల జారీ, అమలు, టీఎస్-కాప్ , హెచ్ఆర్ఎంఎస్ , ఈ-సాక్ష్య , టెక్ డాటం,ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్ , సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్, అప్లికేషన్‌లపై



సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ తిరుపతి ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

**వేములవాడ, జూలై,28, తెలంగాణ పత్రిక** :వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి బిజెపి కార్యకర్తలను గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతాప రామకృష్ణ విచ్చేసి గ్రామ గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా బుధవారం




రోజున అనగా 30- 7-2025 రోజున హరిహర వీరమల్లు సినిమా సనాతన ధర్మాన్ని చక్కగా వివరించడం జరిగింది హిందుత్వం ఐక్యత ఎంత అవసరమో తెలియజేస్తున్న సినిమాను అని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాలుగు షోలు ఉచిత ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందని పట్టణంలోని అందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుటుంబ సమేతంగా ఈ సినిమాను వీక్షించి హిందు ధర్మం సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు పాత్రులు కాగలరని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సక్రమంగలేదు కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి సాయేలేదు

- గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోని పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడిద్దాం
- బీ ఎస్ పీ కి ప్రజలు అధికారం ఇస్తే గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం
- చర్ల మండల బీ ఎస్ పీ అధ్యక్షులు కొండా చరణ్

**చర్ల జులై 28(తెలంగాణ పత్రిక)** :చర్ల మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ లింగాపురం సెక్టార్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ హాజరై మాట్లాడారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించడంలో గతంలో రెండు సార్లు ప్రభుత్వం వెలగబెట్టిన బీఆర్ఎస్ ఇప్పుడు పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ విఫలమయ్యాయని, స్థానికంగా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి సక్రమంగా లేదని, కాంగ్రెస్ పార్టీ



నాయకత్వానికి సోయలేదని విమర్శించారు. గత 10 సంవత్సరాలు పరిపాలన చేసిన బీఆర్ఎస్ పరిష్కరించలేని సమస్యలను అదే బిఆర్ఎస్ నాయకత్వం ఇప్పుడు కాంగ్రెస్ నీ ఆ సమస్యలు పరిష్కరించమని కోరడం సిగ్గులేని తనమని మండిపడ్డారు ఎన్నేళ్లు పరిపాలించిన ప్రజా సమస్యల పరిష్కరించలేని సోయలేని తనంలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు అధికారం ఇవ్వడం అనేది ఈ ప్రాంతానికి శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు 5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తానని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, అది ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. కరకట్ట ప్రతిపాదన పెట్టి కోరేగడ్డ భూములను ముంచే దిశగా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిందన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కరకట్ట నిర్మాణం కాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదాం వీరయ్య నాడు కరకట్టని కట్టనీయకుండా నిలిపివేశారని, దాని కారణంగా వరద తీవ్రతమై ప్రజలు మరిన్ని ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వరదలు వచ్చి ప్రతి సంవత్సరం ప్రజలు హరిగొస పడుతున్నా ఇప్పటివరకు ఈత వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించలేదని అన్నారు. చిత్తశుద్ధి లేనటువంటి ఈ పార్టీలను రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని, గోదావరి పరివాహక ప్రాంత సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సామల ప్రవీణ్, పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్, పార్టీ ఈసీ మెంబర్ పార్టీ లింగాపురం సెక్టర్ అధ్యక్షులు కొండ కౌశిక్, లింగాపురం సెక్టర్ ప్రధాన కార్యదర్శి పంబి కుమారి, లింగాపురం సెక్టార్ కార్యదర్శి పరవ లక్ష్మణ్, లింగాపురం సెక్టర్ కార్యదర్శి లక్ష్మి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రగల్భాలతోనే బీఆర్ఎస్ పాలన

- సదాశివపల్లివాసులకు 12 ఇళ్లు మంజూరు
- ప్రజాభవన్ లో ప్రొసీడింగ్స్ అందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 28**:గత టిఆర్ఎస్ ప్రజల గోడు పట్టించుకోకుండా ప్రగల్భాలు, ఆర్భాటాలతో పాలన కొనసాగించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. సోమవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజా వేదిక కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ (సదాశివ పల్లి) కు చెందిన 12 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్భాటాలు, ప్రగల్భాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద మంజూరు చేస్తున్న ఇళ్ల ను డబ్బా ఇళ్లంటూ ఎగతాళి చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు పదేళ్ల పాలనలో ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలకు నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని చెప్పారు. పదేళ్ల నిరీక్షణకు తెరలించుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నదని ఆయన చెప్పారు. ఇల్లు లేని నిరుపేద లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ద్వారా నీడ కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు మూడు నెలలలోగా ఇళ్లు కట్టుకోవాలన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి దశలవారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతాయని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, 7వ డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశం, పార్టీ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వదిలి యాదవ్, వైస్ చైర్మన్ రాముడి తిరుమల్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుపతి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మాతంగి సహదేవ్, సాయిరి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న అనారోగ్య కుటుంబాన్ని చిరు సహాయం

**(తెలంగాణ పత్రిక జులై 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, కుర్నవల్లి గ్రామం:ఈ గ్రామానికి చెందిన శ్రీ శీలం కృష్ణారెడ్డి ఆటో నడిపుతూ తన కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య శేషమ్మ , ఓ చిన్న పాప, ఓ బాబు ఉన్నారు. ఆనందంగా సాగుతున్న వారి జీవితం ఇప్పుడు ఓ చీకటి దశను ఎదుర్కొంటోంది.గడచిన కొన్ని సంవత్సరాలుగా శ్రీ కృష్ణారెడ్డి ఓ ప్రాణాంతకమైన, అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్నారు. లక్షలు ఖర్చుచేసినా ఇప్పటికీ ఆరోగ్యంగా మళ్లీ నిలబడలేకపోతున్నారు. ఈ కుటుంబానికి స్థిరాస్తులు లేక, అప్పులు మోత ముంచెత్తాయి. భార్య శేషమ్మ కూలిపనులకు వెళ్లలేని పరిస్థితి %-% భర్తను ఒంటరిగా వదిలి వెళ్లలేని దుస్థితి. ఈ తరుణంలో మన అందరం ఒక కుటుంబంగా భావించి, మానవతా దృక్కోణంతో వీరి కుటుంబానికి సహాయపడాల్సిన



అవసరం ఉంది. మీ సహాయం వారికో వెలుగు, కొత్త జీవితం.దయచేసి మీకు తోచినంత ఆర్థిక సహాయం పంపించగలరు ఆర్థిక సహాయం అందించవలసిన వారు ఫోన్ పే గూగుల్ పే కు ఈ నెంబర్ 9849344448 పంపించండి. వచ్చిన అమౌంట్ మొత్తం స్వయంగా వారి గ్రామము కుర్నవల్లి వారికి శీలం కృష్ణారెడ్డి కి అందజేసి వస్తాము. మన చిన్న సహాయంతో ఒక కుటుంబానికి నూతన ఆశను ప్రసాదించవచ్చు. మానవత్వం కోసం చేతులు కలుపుదాం.

## ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తూ



**దుబ్బాక, జూలై28(తెలంగాణ పత్రిక):** తొగుట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన జంగిటి రాములు రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న యువసేన యూత్ సభ్యులు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యువసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పేద కుటుంబాలకు అనేక సేవలు అందించడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా పేద కుటుంబాలకు, తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు రవీందర్, కోశాధికారి స్వామి, మల్లేశం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిచర్ల శివరులో ఇసుక అనుమతులను గ్రామస్తులకే ఇవ్వాలి

- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత





**పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 28 :** పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామ పెద్దలు యువకులు కోడిచర్ల సరిహద్దులో ఉన్న ఇసుకను గ్రామస్తులకు అనుమతి ఇవ్వాలంటూ తహసిల్దార్ కార్యాలయంకు పెద్ద సంఖ్యలో యువకులు గ్రామ పెద్దలు తరలి వచ్చి వినతి పత్రం ఎమ్మార్వో గంగాధర్ కు అందజేశారు. 334 సర్వే నంబర్ లో ఉన్న ఇసుకను వేరే గ్రామస్తులు అక్రమంగా రవాణా చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కోడిచర్ల మంజీరా నది శివారులోని ఇసుక అనుమతులను పోతంగల్ గ్రామస్తులకు వే బిల్లు ఇవ్వకుండా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ గంగాధర్ కు వినతిపత్రం అందజేశారు.సరిహద్దులను సర్వే జరిపి హద్దులు చూపిన కూడా ఇసుక అక్రమ రవాణా నిలిపివేయడం లేదంటూ పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారు కోడిచర్ల యువకులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ పోస్టర్ల విడుదల టీజీవీపీ




**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 28 :-** తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవ సోమవారం విద్యార్థులతో గోడ పత్రులను బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఆధ్వర్యంలో విడుదల చేశారు బోథ్ నియోజకవర్గ కో కన్వీనర్ ఉ లేంగుల సతీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ....తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ విద్యార్థులకు అండగా నిలుస్తూ అనాదికాలంలోనే ప్రశ్నించే గో తకగా గా పేరు సంపాదించింది తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏకైక జెండాగా పనిచేస్తుందని టీజీవిపి పోరాట పలితాంగానే విద్యార్థుల సమస్యలు పరిష్కరించబడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిరంతర పోరాటం చేస్తున్నాం భవిష్యత్తులో కూడా విద్యారంగ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటాం ప్రభుత్వం ఏదైనా సరే విద్యార్థుల పక్షన పోరాటం చేయడమే మా విధి అన్నారు ఈ కార్యక్రమంలో రాము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే.ఠాకూర్ బంగారమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట జులై 28 తెలంగాణ పత్రిక** :నర్సంపేట పట్టణ 21 డివిజన్ కు చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తి శేషులు ఠాకూర్ బంగారమ్మ ప్రజలందరికీ సుపరిచితులుగా, సౌమ్యురాలిగా ప్రజలందరి మనసుల్లో చిరస్మరణియురాలుగా నిలిచిపోతుందని నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి కొనియాడారు. నేడు కీర్తిశేషులు ఠాగూర్ బంగారమ్మ దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జన సమితి నాయకులు గుంటి రామచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, ద కొంకేస అరుణ, కొంకిస కిరణ్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పెద్దపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి ఆరుగురుపై కేసు నమోదు

**గొల్లపల్లి జూలై 28తెలంగాణ పత్రిక** :గొల్లపల్లి మండలం శ్రీ రాములపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి పేకాటరాయుళ్లపై దాడి చేయగా, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుండి 7380 రూ, నాలుగు సెల్ ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొల్లపల్లి మండల పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలాడే వారిని ప్రోత్సహించరాదని ఎవరైనా గ్రామంలో పేకాట ఆడు తున్నట్టు తెలిసిన యెడల అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేసిన, వారి వివరాలను గోపంగా ఉంచుతాం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు

## మానసిక దివ్యాంగ పిల్లలకు విద్యాసామగ్రి పంపిణీ

**(తెలంగాణ పత్రిక జులై 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** :ఖమ్మం, జూలై 28: ఖమ్మం సహకార్‌నగర్‌లో ఉన్న గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ కేంద్రంలో నేడు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి చట్టు నందిని లక్ష్మీనారాయణగారు మానసిక దివ్యాంగ పిల్లలకు నోట్ బుక్స్, పలకలు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. సైదులు, ఫిజియోథెరపిస్ట్ రాజేష్, నాగయ్య , టి. వెంకటేష్ పాల్గొని బాలలతో ముచ్చటించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంస్థ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరగాలని పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు.

# కోమట్ల గూడెం చెరువు మత్తడి

- మూడు గ్రామ పంచాయతీలకు పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం కోమట్ల గూడెం చెరువు మత్తడి పడడంతో నీటి ప్రభావం ఉధృతంగా ప్రవహిస్తుంది. పాత బ్రిడ్జిని తీసివేసి మంజూరైన కొత్త కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టిన అధికారులు. చేపట్టిన పనులు పిల్లర్ వరకు ఆగిపోవడంతో ఇక్కట్లు పడుతున్న పలు గ్రామాల ప్రయా ణికులు. గ్రామస్తులు, పోలీసుల సహాయం తో మట్టి పోసిన బత్తాలు, మట్టి కంకర నింపి స్వంతగా అడ్డుకట్ట కట్టి, మోరీలపైన చిన్న డైవర్షన్ ను ఏర్పాటు చేసకున్న గ్రామస్తులు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న ముసురు, భారీ వర్షాలకు వరద ఉధృతికి కూలిపోయిన తాత్కాలిక నిర్మించిన కట్ట. దీంతో కాటినాగారం, కోమట్ల గూడెం రెండు గ్రామాల మధ్య కల్వర్టు నిర్మాణం పనులు ఆగిపోవడంతో, నిలిచిన పలు గ్రామాల రాకపోకలు. సకాలంలో ఈ నిర్మాణం పనులు పూర్తి చేసినట్లయితే మాకు ఈ ఇబ్బంది ఉండేది కాదని, వాపోతున్న పలు గ్రామాల ప్రజలు. మనిషి సహాయం లేనిదే ఆ కల్వర్టు దగ్గర దాటలేకపోతున్నా బాటసారులు. మహిళ ఎనిమిది రోజుల పాపతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దాటుతున్నటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వృద్ధులు వికలాంగులు దాటిపోవడం ముందు ముందు చాలా ప్రమాద పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇకనైనా కాంట్రాక్టర్ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి, పనులు వేగవంతం పెంచాలని డిమండ్ చేస్తున్న గూడూరు, గంగారం, కొత్తగూడ మండలాల గ్రామాల ప్రజలు.

## ప్రజావాణిలో ప్రజా సమస్యలు తెలిపిన కార్పొరేటర్

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 28 :**శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్,ఈరోజు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ భోర?డే తో కలిసి చర్చించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్,కిరణ్,సంగమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# అక్కను హతమార్చిన తమ్ముడు

- కొత్తూరు మండలం వెంజర్ల గ్రామంలో తీవ్ర విషాదం
- హత్యకు కారణం ప్రేమ వ్యవహారం
- అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు పెంజర్ల గ్రామస్తులు
- హత్య కేసును దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలియజేసిన కొత్తూరు పోలీసులు

**తెలంగాణ పత్రిక జూలై 28షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ (42)కు ఇద్దరు సంతానం కూతురు రుచిత మరియు కుమారుడు రోహిత్ అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రాఘవేందర్ ఒక్కగానొక్క కూతురు రుచిత తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మంచం పై చనిపోయి ఉన్నట్టు గమనించిన ఇరుగుపొరుగు వారు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసేసరికి రుచిత మిగతజీగా మంచం పై పడిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం అందించారు. అయితే తమ కుమారుడు రోహిత్ ఈ దారుణానికి పాటుపడినట్లు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా రోహిత్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. కేసు దర్యాప్తులో భాగంగా రోహిత్ ను వెతికి పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు పోలీసులు మీడియాకు సమాచారం అందించారు. దర్యాప్తులో భాగంగా పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కొత్తూరు ఎస్సై తెలిపారు.

# పలు ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ



**భీమారం జూలై 28 తెలంగాణ పత్రిక:** జైపూర్ మండలం లోని జైపూర్, వేలాల గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ ఎస్ ఎస్ జి టీం నాగలక్ష్మి రీజినల్ రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో తనిఖీ బృందం పరిశీలించారు. ఈ పరిశీలన లో భాగంగా గ్రామల్లో గల ప్రభుత్వ కార్యాలయంలు, అంగన్వాడీ కేంద్రం లు, హెల్త్ సబ్ సెంటర్, ప్రభుత్వ పాఠశాలలను, సెగ్రేగేషన్ షెడ్ లను పరిశీలించినరు, తదనంతరం గ్రామస్తులతో ముఖాముఖీ సంభాషించి తడి చెత్త మరియు పొడి చెత్త ల అమలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ పర్యటన లో ఎంపీడీఓ జి సత్యనారాయణ, ఎం పి ఓ శ్రీపతి బాపు రావు, , ఏ పి ఓ బి. బాలయ్య, పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ టీ మల్లేష్,కే. రాము ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు కె. రాము మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పాఠశాల వంటగది పనులపై డిభిఎఫ్ వినతి



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 28 (తెలంగాణ పత్రిక):**పిల్లర్ల దశలో నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ పూర్తి చెయ్యాలంటూ డిబి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భీమ్ శేఖర్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి చేపట్టిన భోజనశాల సంబంధించి పనులు, ఏళ్లు గడుస్తున్నా ...మధ్యలోనే నిలిచిపోయినవని తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో 2023లో డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టారు. రూ 35 లక్షల నిధులు కేటాయించారు కానీ అది పిల్లర్ల దశలోనే నిలిచిపోయిందని ఆరోపించారు. బిల్లులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ చేతులెత్తేశాడని, డైనింగ్ హాల్ లేకపోవడంతో వర్షాకాలంలో విద్యార్థులు, చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిలిచిపోయిన నిర్మాణ పనులను, ప్రారంభించి, పూర్తి చేయించి, డైనింగ్ హాల్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి
పోతరాజు శంకర్, జిల్లా కోశాధికారి తిరుపతి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

- భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన
- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్







**కొత్తగూడెం ఆర్ సి జూలై 28 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీ,తో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఎన్ఎస్ఎస్ యాక్ట్ లో ముందస్తు నోటీసులు లేకుండానే అరెస్ట్ చేయాలి



**(తెలంగాణ పత్రిక జులై 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఇందుకోసం సెక్షన్ 35(3)ని సవరించాలి గృహహింస, వరకట్న వేధింపులు, సైబర్ కేసుల్లో నేరస్తులపై తక్షణ చర్యలు ఉండాలి లోక్ సభ లో 377 నిబంధన కింద ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లి న్యాయం ఆలస్యమైతే.. న్యాయం నిరాకరించబడటమే అని వ్యాఖ్య ఢిల్లీ:భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీ ఎన్ఎస్ఎస్ ) -2023 యాక్ట్ లో నిందితులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే.. వెంటనే అరెస్టులు చేపట్టేలా.. సెక్షన్ 35(3)ని సవరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సోమవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతానికి..సెక్షన్ 498%ూ% వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ కేసులతో సహా 7 సంవత్సరాల వరకు శిక్షార్హమైన అన్ని కాగ్నిజబుల్ నేరాలలో పోలీసులు ముందస్తు అరెస్టు నోటీసు జారీ చేయాలని బీఎన్ఎస్ఎస్ యాక్ట్ నిర్దేశిస్తుందని తెలిపారు. బాధిత మహిళలు, పిల్లలకు అన్యాయం జరగనీయొద్దు.

ఈ నిబంధన దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఉద్దేశించినప్పటికీ, నిజమైన బాధితులకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు అన్యాయం జరుగుతోందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. నోటీసులతో సమయం ఇవ్వడం వల్ల నిందితులు..బాధితులను బెదిరించడానికి, సాక్ష్యాలను నాశనం చేయడానికి మరియు అరెస్టు నుండి తప్పించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సెక్షన్ 173(3) కింద 14 రోజుల ప్రాథమిక విచారణ తర్వాత కూడా, తక్షణ చర్య తీసుకోబడదని..గృహ హింస, వరకట్న వేధింపులు మరియు సైబర్ నేరాల బాధితులపై సకాలంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.గతంలో బిహార్ కు చెందిన అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు సత్వర అరెస్టులపై హెచ్చరించిందని కానీ.. అన్ని సంఘటనల్లో నేరస్తులకు సమయం ఇవ్వడం సరికాదని చెప్పారు. సెక్షన్ 35(3) ను ఈ కింది విధంగా సవరించాలని.. ఎంపీ రఘురాం రెడ్డి కోరారు..1. మహిళలు, పిల్లలు మరియు ప్రజా భద్రతకు సంబంధించిన కేసులను మినహాయించండి.

2. నిందితులను వెంటనే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి పోలీసులను అనుమతించండి.

3 అటువంటి సందర్భాలలో ఫిర్యాదు వచ్చిన వెంటనే నోటీసును అందించడానికి, అరెస్టులకు అనుమతి ఇవ్వండి. న్యాయం ఆలస్యమయితే న్యాయం నిరాకరించబడడమే. బాధితులను రక్షించడానికి మరియు చట్ట నియమాలను నిలబెట్టడానికి ఈ సవరణ చాలా ముఖ్యమైనది.

# పీడిత వర్గాల విముక్తి కోసం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి

- వికలాంగుల పెన్షన్ 6 వేలు,చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాల్సిందే.
- ఆగస్టు 13 డెడ్ లైన్ ప్రభుత్వం పెన్షన్ పెంచకపోతే పెన్షన్ దార్ల శక్తి ఏంటో చూపిస్తాం
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ



**ఇబ్రహీంపట్నం జూలై 25 (తెలంగాణ పత్రిక):-**78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని,ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని,అందులో భాగంగానే పెన్షన్ పెంపు కోసం ఆగస్టు 13 డెడ్ లైన్ ప్రభుత్వం చేయూత పెన్షన్ పెంచకపోతే పెన్షన్ దార్ల శక్తి ఏంటో చూపిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు.ఇబ్రహీంపట్నం గున్ గల్ లో ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,విహెచ్పిఎస్ నియోజక వర్గ స్థాయి సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షులు మూలి మహేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంటి మల్లేష్ మాదిగ,వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు,మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు,వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు.ఆగస్టు 13లోపే ఫెన్షన్ పెంచాలని లేకపోతే ప్రభుత్వానికి చేయూత పెన్షన్ దారుల శక్తిని చూపిస్తామని అన్నారు.ప్రభుత్వం,పార్టీలు తమ వర్గ దృక్పథాన్ని అనుగుణంగా పేదల సమస్యలను పక్కకు పెట్టి ఆ సమస్యలు ప్రధాన ఎజెండాలోకి రాకుండా ద్రోహం చేసే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.పేదల నిజమైన ప్రతినిధిగా వారి హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తుందని అన్నారు.పేద ప్రజల హక్కుల కోసం సమాజానంతా ఒక్కటి చేసి పోరాడాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ ను క్షేత్రస్థాయిలో నిర్మాణాత్మకంగా బలోపేతం చేస్తూనే సామాజిక అసమానతల నిర్మూలన కోసం,పీడిత వర్గాల విముక్తి కోసం దేశవ్యాప్తంగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్,జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య,ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జుట్టు సతీష్ మాదిగ,మంచాల అధ్యక్షులు పల్లాటి సుధాకర్ మాదిగ,అబ్దుల్లా మెట్ అధ్యక్షులు పంది సతీష్ మాదిగ,యాచారం మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ మాదిగ,సీనియర్ నాయకుడు ప్రమోద్,నలవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కే మహేష్ మాదిగ,కంబాలపల్లి సుధాకర్,కంబాలపల్లిరవీందర్,కిరణ్,రాహుల్,చరణ్,చింతపట్ల గ్రామ అధ్యక్షులు కొండ్రు శంకర్,చింతపట్ల గ్రామ ప్రధాన కార్యదర్శి కొండ్రు అరుణ్ కుమార్,చింతపట్ల గ్రామ సలహాదారుడు మస్కు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**వరంగల్ జిల్లా జూలై 28 తెలంగాణ పత్రిక :**పాత్రికేయులుజి విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీంబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్యత శిక్షణ ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరైనారు.

- ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ

నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమనీ, జర్నలిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు. ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్టు సమాజానికి సేవ చేసిన వారు అవుతారు అన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు.ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు.

- జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ

జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానం గా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వార్త వైరల్ గా మారుతోందని, సామాజిక మాధ్యమాల్లో ఒకే అంశాన్ని పదే పదే ప్రచారం చేస్తూ అబద్దాన్ని నిజం చేసేందుకు పోటీ పడుతున్నారని, ఈ నేపథ్యంలో పాత్రికేయులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డేటా జర్నలిజం గురించి తెలుసుకోవాలన్నారు.రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో 99 టీవీ స్టేట్ బ్యూరో తోట భావనారాయణ గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాపై వివరించారు.పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోదాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అం శాల గురించి కూలంకశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు.అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిథులు ధ్రువపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, డబ్ల్యూ జె ఐ జె యు అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, డి పి ఆర్ ఓ అయూబ్ అలీ, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, పాత్రికేయులుతదితరులు పాల్గొన్నారు

# శ్రావణ మాసం పురస్కరించుకొని భజన కార్యక్రమం

- ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్

**సదాశివపేట, జులై 28, (తెలంగాణ పత్రిక ) :**శ్రావణమాసం సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరంలో 41 రోజులపాటు భజన మండలిచే ప్రతిరోజు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హనుమాన్ మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ తెలిపారు.శ్రావణమాసం అనేది శివునికి ఈ మాసం ప్రత్యేకమైనదని ఆ పరమశివునికి పూజలతో కొలిస్తే కోరిన కోరికలు తీర్చడంతోపాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉంటారని కాబట్టి శివుని ప్రజలు నమ్మకంగా ఈ మాసం మొత్తం పూజిస్తారు అన్నారు.ఈ భజన మండలి లో శ్రీనివాస్ పంతులు, శ్రీరా%శీ% శ్రీనివాస్, రాచన్న చారి, గాజుల అశోక్, జైరాం మనోహర్, మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, గుజ్జరి శంకర్, ఆధ్వర్యంలో ప్రతిరోజు భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

# జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం ధర్మారం(బీ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మెనూ బోర్డును పరిశీలించి, మెనూకు అనుగుణంగా భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులంలో ఏమైనా సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. వి ద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు..

# మూడు రోజుల క్రితం భారీ వర్షానికి నేలకొరిగిన వేప చెట్టు పట్టించుకోని అధికారి



**జన్నారం జూలై 28 (తెలంగాణ పత్రిక) :** జన్నారం మండలంలోని జాతీయ రహదారికి సమీపంలోని రోడ్డుపై గత మూడు రోజుల క్రితం భారీ వర్షం కారణంగా వేపచెట్టు రోడ్డుపై పడడంతో పొన్కల్ గ్రామపంచాయతీ అధికారి వాటి చెట్టు కొమ్మలను తెంపేసి చెట్టును అలాగే రోడ్డుపై వదిలేశారు. అప్పటినుండి చెట్టును తొలగించకుండా అక్కడే నిర్లక్ష్యంగా వదిలేశారు. ఆ చెట్టు ప్రమాదకరంగా రోడ్డుపై ఉన్నందున జన్నారం మండల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.కాబట్టి పొ న్కల్ గ్రామపంచాయతీ అధికారి ఇప్పటికైనా స్పందించి తక్షణమే చెట్టును తీసివేయాలని జన్నారం మండలం ప్రజలు, వాహనదారులు కోరారు

# పచ్చని చెట్లు ప్రగతి కి మెట్లు



**నేరేడుచర్ల: జులై 28 (తెలంగాణ పత్రిక) :** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం" సందర్భంగా పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅని, ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణలో భాగంగా అడవులనరికివేతతో ప్రకృతి సమతుల్యతదెబ్బతిని పర్యావరణానికి చేటుఏర్పడి చివరికి మానవాళిమనుగడ ప్రశ్నార్థకంలోపడనుందని ఇట్టిపరిస్థితిని అధిగమించుటకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,చెట్లను పరిరక్షించాలని,విద్యార్థుల్లో ప్రకృతి,పర్యావరణపరిరక్షణపట్ల అవగాహన పెంచేందుకు మరియు ఆహ్లాదకర వాతావరణం విద్యార్థుల్లో మెరుగైన ఆలోచనలకు దోహదప డుతుందని,పాఠశాలలోమొక్కలు విరివిగానాటుతూ,సంరక్షిస్తున్నామని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎన్ సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు మాధవి నాగమణి,ఎన్ వి, వెంకటరెడ్డి,యాదగిరి,రామ్మూర్తి,బాలు శ్రీనివాసరావు,నగేష్,లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రయాణం చేస్తే ప్రాణాలే పోయేలా మండల కేంద్ర రహదారులు

■ బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్



**చర్ల జులై 28(తెలంగాణ పత్రిక) :** మండల పరిధిలో ఉన్న రవాణా రోడ్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళే కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంపెన గూడెం గ్రామం సందర్శించి, గ్రామస్తులతో కలిసి రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నూప రమేష్ ప్రసంగిస్తూ మండలంలోని ప్రధాన రహదారులు వర్షాలకు కొట్టుకొని పోయి మృత్యు కవాటాలుగా మారాయి. రోడ్ల పై గుంతలు పడి వర్షపు నీరు చేరి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ఈ రోడ్ల పై ప్రయాణం చేయాల్సి వస్తోందని, నిత్యం ద్విచక్ర వాహన చోదకులు, మాజిక్ లు, ఆటోలు, బస్సులతో పాటు వేల సంఖ్యలో ఇసుక లారీలు ఈ రహదారి పై ప్రయాణిస్తూ ఉంటాయని అన్నారు. ఇంత ప్రాధన్యత ఉన్న రహదారి పై అధికారులు నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని, ఇకనైనా అధికారులు మేల్కొని గ్రామంలో వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు గునూరి రమణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీ%శీ%, ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు, ముత్తారపు శ్రీనివాసచారి చింతూరి, విశ్వనాథం, వెంబడి హరినాథ్, కుప్ఫా మాధవరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న సి ఎల్ ఆర్సి(సి ఎల్ ఆర్ సి)భవనం



సీఎల్ఆర్సీ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉండేది.

**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జులై 28 :** మండల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులో ఉంచి, ఆ కార్యాలయంలో ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి మండల కేంద్రంలో భవనాలు నిర్మించారు. డ్వామా ఆధ్వర్యంలో కార్యకలాపాలు నిర్వహించే సీఎల్ఆర్సీ భవనం తాళాలు సుమారు ఐదు సంవత్సరాల నుంచి తెరిచే నాథుడే కరువయ్యారు. ఈ కార్యాలయంలో ఖమ్మం జిల్లా స్థాయిలో వివిధ రకాల ట్రైనింగులు ఇచ్చారు. వాటర్ షెడ్, ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, ఇందిరా క్రాంతి పథకం, తదితర శాఖలకు సంబంధించి వారం రోజుల వరకు ట్రైనింగ్ లు ఇచ్చేందుకు గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యాలయంలో ఎలాంటి ట్రైనింగులు ఇచ్చిన పరిస్థితి లేదు. గతంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం కూడా ఈ భవనంలోనే కార్యకలాపాలు నిర్వహించేది. ప్రస్తుతం అలాంటి కార్యకలాపాలు ఏమి జరగకపోవడంతో, భవనం శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వం ఏ ఆశయంతో అయితే నిర్మాణం జరిపిందో, అలాంటి ఆశయాలు ప్రస్తుతం కార్యరూపం దాల్చక పోవడంతో, జిల్లా కలెక్టర్ గా ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి కార్యాలయం తాళాలు తీసే విధంగా చర్యలు తీసుకొని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు."

# 20 మేకల చోరీ

**ఊరుకొండ జులై 28 (తెలంగాణ పత్రిక) 20 :** మేకల చోరీ జరిగిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఎల్లయ్య ఇంటి సమీపంలోని మేకల షెడ్డు నుంచి ఆదివారం రాత్రి సుమారు 20 మేకలు చోరీకి గురైనట్టు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కృష్ణదేవ పేర్కొన్నారు.

# వెనుకబడిన వారికి ఏ విధంగా సహాయ పడాలి విద్య వైద్యరంగం ప్రభుత్వం పథకాలు నిరుపేదల అందే విధంగా




**(తెలంగాణ పత్రిక జులై 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** నేషనల్ చైర్మన్ సింగమల వెంకటరమణయ్య.. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దొబ్బేటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తోడ్పడాలని: మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ బెస్త సంజీవరావు... తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోటపోతుల బాబురావు... మాజీ ఖమ్మం జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ రోడ్డ శివయ్య హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా చైర్మన్ సంక గణేష్,, మరియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మనోజ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సమావేశంలో వర్కింగ్ సెక్రెటరీ చింతల్ రవి వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ జాయింట్ సెక్రెటరీ నీరుదురాంబాబు కరాటే వేణు రామకృష్ణ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ బెస్త సంజయ్ రావు ఈ సంస్థ విధి విధానాల పట్ల కృతజ్ఞతా భావంతో స్వచ్ఛందంగా పనిచేయుటకు ఆసక్తి కలిగి ప్రజలకు ఉండబడిన హక్కులు కోల్పోయిన వారికి ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రభుత్వ మధ్య కృతజ్ఞతా భావంతో అధికారులకూ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలింప చేసి వెనకబడిన వారికి అందవలసిన ప్రతి స్కీమును వారికి చేరే విధంగా పనిచేయాలని వారి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చి ఇంకెన్నో విషయాలను తెలియపరచి ఖమ్మం జిల్లా టీమును ఉత్తేజపరిచారు ఖమ్మం జిల్లాకు మానవ హక్కుల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఉత్సవవంతుడు యువకుడు సీనియర్ జర్నలిస్టు అబ్దుల్ కలాం మదర్ తెరిసా అవార్డు గ్రహీత త్వరలో బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డును అదేవిధంగా డాక్టర్ ను పొందబోతున్న మోటు పోతుల బాబురావు గురించి వారు చేసిన సేవలు గురించి అదేవిధంగా ఖమ్మం జిల్లాకు మన సంస్థ పట్ల ఉండడం చాలా అదృష్టభావంగా భావించాలని బాబురావు సంస్థకు సమస్త పట్ల కృతజ్ఞత భావం కలిగినవాడని వారి సేవలను ఉపయోగించుకుని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ చైర్మన్ శ్రీ సింగమల వెంకటరమణయ్య తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దొబ్బేటి శ్రీనివాస్ బాబురావు సేవా గుణం ఉన్న వ్యక్తి అని పెద్దల గుర్తింపు పొందిన వాడని వారు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండి ఈ సంస్థలో రానున్న కాలంలో ఇంకెన్నో పదవి బాధ్యతలు స్వీకరించి ప్రతి ఒక్కరికి సాయపడే విధంగా తన బాధ్యత ఉందని గుర్తు చేశారు అదేవిధంగా తన సేవలపట్ల సహృదయముతో పనిచేసేవారని కొనియాడారు సంస్థలో చిన్న లోటుపాట్లు వస్తూనే ఉంటాయి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పెద్దల దృష్టికి తీసుకెళ్లి గౌరవపదంలో సంస్థ ముందుకు వెళ్లే విధంగా ప్రతి ఒక్క సభ్యుడు తోడ్పడాలని వారు సలహాలు సూచనలు అందజేసి ఖమ్మం జిల్లాకు మన స్టేట్ చైర్మన్ శ్రీనివాస్ మీరు ఎప్పుడు పిలిచినా ఎలాంటి కార్యక్రమానికైనా ముందంజలో ఉండి వారితోపాటు బాబురావు మీకు అందుబాటులో ఉండి ప్రతి కార్యక్రమాన్ని ధైర్యంగా ముందుకు తీసుకెళ్లడానికి సాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు తర్వాత వచ్చిన అతిథులకు తెలంగాణ స్టేట్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబురావు ఖమ్మం జిల్లా హెచ్ఆర్సీసీఐ కార్యవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి గౌరవ మర్యాదలతో శాలవతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు

# నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు చేపట్టిన

## జిల్లా దళిత జర్నలిస్టుల ప్రధాన కార్యదర్శి బాబురావు కలిసి సన్మానించారు



**తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా :** ప్రతినిధి బాబు జూలై28 రాయికోడ్ మండల నూతన ఎస్సైగా చైతన్య కిరణ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి బాబురావు ,కలిసి ఎస్సైకి సన్మానించడం జరిగింది

# రైస్ మిల్లులలో ఇతర రాష్ట్రాల కార్మికుల వేలిముద్ర సేకరణ

## నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్



**నేరేడుచర్ల: జులై 28 (తెలంగాణ పత్రిక) :** సోమవారం రోజున పాపిలాన్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వివిధ రైస్ మిల్లులలో పనిచేస్తున్న బయట రాష్ట్రాలకు సంబంధించిన కార్మికుల ఫింగర్ ప్రింట్ చెక్ చేయడమైనది దీని ద్వారా వాళ్ల యొక్క నేర చరిత్ర తెలుసుకొని నేరాలని కట్టడి చేయవచ్చు. కావున ప్రజలు అనుమానితులు కనిపిస్తే డయల్ 100 ద్వారా గాని నేరుగా గాని పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు. గంజాయి వాడకం, రవాణా మీద కూడా నిఘా ఉంచడమైనది కావున తల్లి తండ్రులు వారి పిల్లల శ్రద్ధ ఉంచగలరు అని పోలీసు వారి హెచ్చరిక. 50 గ్రామ్ గంజాయి దొరికిన కూడా కేసు రిజిస్టర్ చేయడం జరుగుతుంది.

# అడిషనల్ కలెక్టర్ ను కలిసిన జై భీమ్ వారియర్స్



**తెలంగాణ పత్రికబీ జులై 28 ఖమ్మం స్టాపర్/ వైరా :** ఖమ్మం జిల్లాలో గురుకుల, కేజీబీవీ టెండర్లు ప్రైవేట్ సిండికేట్లకు, కార్పొరేట్ సిండికేట్లకు అప్పజెప్పే కుట్ర విరమించుకోవాలి అంతుపొంతులేని నిబంధనలతో స్థానిక,చిరు కాంట్రాక్టులు అన్యాయం చెయ్యద్దు కొత్త నిబంధనలతో విద్యార్థులపై ఆహర ప్రయోగాలు విరమించుకోవాలని భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వినతి భీమ్ వారియర్స్,గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు ఖమ్మం ఐ డి ఓ సిలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గురుకులాల్లో ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు వ్యవస్థని పక్కనపెట్టి ప్రైవేటు, కార్పొరేట్ సిండికేట్లకు ఇచ్చే క్రమంలో చిరు కాంట్రాక్టర్లకు, నిరుద్యోగులకు అన్యాయం చేయకుండా న్యాయం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ ,బిసి,మైనారిటీ,జనరల్ గురుకులాలు అలాగే కేజీబీవీ విద్యాసంస్థల్లోని పాత కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ప్రవేట్ సిండికేట్లకు,కార్పొరేట్ సిండికేట్లకు అప్పజెప్పే కుట్ర జరుగుతున్న నేపథ్యంలో చిరు కాంట్రాక్టులు, నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగే పరిస్థితి ఉంది ఇప్పటివరకు ఒక్కొక్క విద్యాసంస్థల్లో ఐదు నుంచి ఏడు కాంట్రాక్టర్లు ద్వారా నిరుద్యోగులు, చిన్న అక్కడున్న విద్యార్థులతోని సిబ్బందితోనే సమన్వయం చేసుకుంటా సర్వీసు ఇస్తున్నారు

అనేక ఇబ్బందులు పడుతూ తమ ఇంట్లో బంగారం తాకట్టు పెట్టుకొని బ్యాంకు రుణాలు పొంది బిల్లులు సకాలంలో రాకపోయినా సర్వీస్ ఇవ్వడంలో ఏమాత్రం కూడా ఈ వెనకడు వేయకుండా ప్రస్తుత కాంట్రాక్టర్లు పనిచేశారు కానీ ఈరోజు ఇప్పుడున్న కాంట్రాక్టు వ్యవస్థని పక్కనపెట్టి ప్రైవేట్, కార్పొరేట్ సిండికేట్లకు ఇవ్వడం అనేది వారి నోట్లో మట్టి కొట్టడమే కాకుండా పిల్లల్ని కూడా గందరగోళంలో పడేసే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రభుత్వం చిరు కాంట్రాక్టర్లకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని భీమ్ ఆధ్వర్యంలోని ఎడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలోని బీమ్ వారియర్స్ ఉదయ్ వారియర్ ,వెంకటేష్ , నాగేశ్వరరావుగారు, లాలయ్య ,సురేష్ తదితరులు పాల్గొన్నారు ఉదయ్ వారియర్ప్రెసిడెంట్ భీమ్ వారియర్స్ గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు సంఘం పాల్గొన్నారు

# ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిలికత్తి పద్మా రావు జయంతి

**వాంకిడి జూలై 27 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఆదివారం మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం10వ వర్ధంతి మరియు దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావు 72వ జయంతి ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం కు ఘన నివాళులు అర్పించారు.అనంతరం దళిత నేత కత్తి పద్మారావు 72వ జయంతి సందర్భంగా మిఠాయి పంపిణీ చేశారు. భారత దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలను, కత్తి పద్మారావు దళిత జాతికి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.1985లో జరిగిన చుండూరు ఊచకోత విషయంలో కత్తి పద్మారావు పెద్ద ఎత్తున చేసిన ఉద్యమం వల్లనే 1989 లో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రసిటీ యాక్ట్ ను తీసుకొని వచ్చిందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, రాజేంద్ర ప్రసాద్, విఠల్, నాగ్ సేన్ మరియుతదితరులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మి నారాయణ కళ్యాణానికి ముస్తాబైన రేణుక ఎల్లమ్మ ఆలయం

■ ప్రత్యేక పూజల్లో పాల్గొననున్న ప్రముఖులు



**యాదాద్రి జిల్లా జూలై 28 (తెలంగాణ పత్రిక) :** యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో నిర్వహించనున్న నాగుల పంచమి వేడుకలు, శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం కోసం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది,ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ లక్ష్మి నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని, లోక కల్యాణం కోసం నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల అనుగ్రహం పొందాలని కోరుకుంటూ, బిర్లా ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బండ్రు శోభారాణి మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ శాసన మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్ రావు ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ఉప్పాల శ్రీనివాస్ గుప్తా రాష్ట్ర టూరిజం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డిబిర్లా ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బండ్రు శోభారాణి మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ శాసన మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్ రావు ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాష్ట్ర టూరిజం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొంటారని అన్నారు.

# సీజనల్ వ్యాధుల గురించి అవగాహన



**భీమారం జులై 28 తెలంగాణ పత్రిక :** భీమారం మండలం లోని మద్దికల్, నేరేడుపల్లి లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో ఓపిలో పరీక్షించిన 56 మందికి అవసరమైన మందులను పంపిణీ చేశారు, 4 నుండి రక్త నమూనాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, ఏఎన్ఎం ఎ. సుజాత, ఎం ఎల్ హెచ్ పి మానస, ఆశా వర్కర్ వెంకటమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేత



యాదాద్రి జిల్లా జూలై 28 (తెలంగాణ పత్రిక) :యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం వారం ఆలేరు పట్టణం కేంద్రంలో ఆలేరు వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి గుప్త దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈ నెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా సముద్రాల రవి గుప్త దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

## ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ పై ప్రజావాణిలో ఫిర్యాదు



కామారెడ్డి ,జూలై 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కరడ్ పల్లి గ్రామానికి చెందిన సంపత్ గౌడ్ ప్రజావాణిలో ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ హనుమంతరావు పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రెడ్డిపేట్ గ్రామానికి చెందిన స్వామి గౌడ్ నకిలీ ఓటర్,ఐడి,ధ్రువ పత్రాలను సృష్టించి కరడ్ పల్లి గ్రామంలో కళ్ళు దుకాణం లైసెన్సు పొందారని సంపత్ గౌడ్ ఆరోపించారు. ఈ విషయంపై పలుసార్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికీ ఆధారాలతో నిరూపించిన అతని లైసెన్స్ రద్దు చేయడం లేదని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సూపరిండెంట్ వెంటనే ఆ లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ పట్టించుకోవడంలేదని ఈరోజు ప్రజా వాణిలో ఎక్సైజ్ సూపరిండెంట్ పైన ఫిర్యాదు చేశానని తెలిపారు.

గత వారం రోజుల క్రితం ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ కలిస్తే రెసిడెన్సిల్ సర్టిఫికెట్ తీసుకువస్తే స్వామి గౌడ్ యొక్క లైసె న్సును రద్దు చేస్తానని, చెప్పాడని మళ్లీ మాట మారుస్తున్నాడని అందుకని ఈరోజు మళ్లీ ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.దయచేసి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్వామి గౌడ్ యొక్క కళ్ళు దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని వేడుకుంటున్నాను అన్నారు.

## జల్లాపల్లి ఫారంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

■ బోధన్ ఏసిపి శ్రీనివాస్





పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 28 :పోతంగల్ మండల పరిధిలోని జాల్లపల్లి ఫారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఏసిపి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిపి ఆదేశాల మేరకు ప్రతి నెల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొతంగల్ మండలాల్లోని గ్రామాలు మహారాష్ట్ర బార్డర్లో ఉన్న గ్రామాలు ఉన్నందున దొంగతనాలు ఇతర పనులు ఇల్లీగల్ పనులు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గ్రామాల్లోకి కొత్తగా వచ్చిన వారి బయోడేటాను పూర్తిగా తెలుసుకొని వారికి పనులు ఉండడానికి రూములు అద్దెకు ఇవ్వాలని ఉన్నచో వారి పూర్తి వివరాలను తీసుకొని ఇవ్వాలని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు వలన చాలా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా గ్రామంలో ట్రూ విల్ వాహనాలను త్రీ వీలర్ వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రుద్రూర్ సీఐ కృష్ణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు,బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ, స్థానిక ఎస్సై సునీల్, రుద్రూర్ ఎస్సై సాయన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కారును విక్రయిస్తున్నారా మంచి ధర రావాలంటే ఇలా చేయండి



సొంత కారు గురించి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అది పాతబడక తప్పదు. క్రమం తప్పకుండా కారును సర్వీసింగ్‌కు ఇస్తున్నా సరే ఒక్కోసారి కారుపై పడే గీతలు, సొట్టలు వంటివి మన దృష్టిని దాటిపోతాయి. ఇక కారు అమ్మాల్సిన సమయం వచ్చినప్పుడు ఇవన్నీ ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. ఆశించిన దాని కంటే తక్కువకే వెహికిల్‌ను విక్రయించాల్సి వస్తుంది. ఇలాంటి బెడద లేకుండా ఉండాలంటే ఏం చేయాలనే దానిపై నిపుణులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తున్నారు.కారు మెయిన్‌టెనెన్స్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దు. కారు కంపెనీ సూచించిన దాని ప్రకారం, క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించుకోవాలి. చిన్న చిన్న సొట్టలు, అద్దాలు పగలడం వంటి లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్దుకోవాలి. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ జాగ్రత్త చేసుకోవాలి. కారు అమ్మే సమయంలో ఇవి చాలా అక్కరకు వస్తాయి. మంచి ధరకు కారును విక్రయించేందుకు అవకాశం ఉంటుంది.కారులో యాక్సెసరీలు బాగుంటే మంచి ధరకు వాహనాన్ని విక్రయించొచ్చు. అధునాతన ఫీచర్లు, టెక్నాలజీ ఉన్న కార్లపై కొనుగోలుదార్లు ఆసక్తి ప్రదర్శిస్తారు. కాస్త ఎక్కువ ధర చెల్లించైనా సరే వాటిని సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఆధునిక ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్స్, బ్లూ టూత్ కనెక్టివిటీ, బ్యాకప్ సెన్సర్లు, కెమెరా, నావిగేషన్ సిస్టమ్స్ వంటివి ఉంటే కారును అధిక ధరకు విక్రయించవచ్చు.ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్. కార్లకూ ఇది వర్తిస్తుంది. కారు పాతది అయినప్పటికీ కాస్త ఆకర్షణీయంగా కనబడితే మంచి ధరకు విక్రయించే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి, కారుకు క్రమం తప్పకుండా వాషింగ్, వ్యాక్సింగ్ వంటివి చేయిస్తే పర్యావరణ ప్రభావం తగ్గుతుంది. చూడటానికి ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

## ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో చర్చను ప్రారంభించనున్న ఖర్గే



న్యూఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' పై రాజ్యసభ ప్రత్యేక చర్చను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు ప్రారంభించనున్నారు. దీనిపై 16 గంటల సేపు చర్చ జరుగనుండగా, కాంగ్రెస్‌కు సుమారు రెండు గంటల సమయం కేటాయించారు. రాజ్యసభలో జరిగే చర్చలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పాల్గొంటారని తెలుస్తోంది.లోక్‌సభలో కొనసాగుతున్న చర్చకాగా, ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో 16 గంటల చర్చ సోమవారంనాడు మొదలైంది. ఈ చర్చను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. భారత సైన్యం సత్తాకు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ చెప్పారు.

# బిఆర్ఎస్ నాయకుల ధర్నా

■ అన్యాయం గా సస్పెండ్ చేసిన చెన్నూరు ప్రభుత్వ ఉపాధ్యాయులను తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని







భీమారం జూలై 28 తెలంగాణ పత్రిక: చెన్నూర్ పట్టణం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ధర్నా చెన్నూర్ లో సోమవారం రోజున చెన్నూర్ మాజీ శాసనసభ్యులు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాజి ఎమ్మెల్యే డా. బాల్క సుమన్ అదేశాల మేరకుచెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ రాజ రమేష్ బాబు అధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఎన్ పి వాడ ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు కుర్చీలు ఇచ్చినందుకు గాను ప్రధానోపాధ్యాయున్ని సస్పెండ్ చేయడంతో పాటు మరి కొంత మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం చాలా దురదృష్టకరమని ఇలాంటి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం చెన్నూర్ నియోజకవర్గ నాయకులు తెలిపారు. వారిపై మోపిన సస్పెన్షను వెంటనే ఎత్తివేసి వారినీ తిరిగి వీధిలోకి తీసుకోవాలని చెన్నూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా చేపట్టడం తో పోలీస్ లు అన్యాయంగా పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈసందర్భంగా బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ సస్పెండ్ చేసిన ఎన్ పి వాడ చెన్నూర్ ప్రభుత్వ ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు.ఉన్నతమైన చదువులు చదువుకొని మంచి బాధ్యతగల ఉద్యోగంలో ఉన్న కలెక్టర్, డీఈఓ మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టు నడుచుకోవడం చాలా విడ్డురంగా ఉందని ఇదేనా వాళ్ళ కొలువుకు న్యాయం చేయడం అంటే అని ప్రశ్నించారు. గతం లో ఇదే మంత్రి వాళ్ళ విశాఖ ట్రస్ట్ నుండి పాఠశాలలకు బెంచ్ లు పంచినప్పుడు ఈ సోయి ఎటు పోయిందని అన్నారు.

వెంటనే సస్పెండ్ చేసిన ఉపాధ్యయులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేదంటే బి ఆర్ ఎస్ పార్టీ, బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం తరపున డి ఇ ఓ కలెక్టర్ ఆఫీస్ ల ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి చెన్నూర్ పట్టణం అధ్యక్షులు ఎండీ నయబ్, బి ఆర్ ఎస్ వి సీనియర్ నాయకులు ఆసంపెల్లి సంపత్ కుమార్,మందమర్రి పట్టణం అధ్యక్షులు బెల్లం అరుణ్, కొప్పుల రవీందర్,రేణుకుంట్ల శ్రీనివాస్, చంద్రకిరణ్, దేవుసాయి కృష్ణ, కుర్మ దినేష్, చిన్నల ప్రశాంత్ రెడ్డి, రమేష్ దొర, బొబ్బిలి రాజేష్,రామిడి లక్ష్మి కాంత్, శివ,గోపాల్, కంటం మనోహర్, చకినారపు అజయ్, మల్లేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమయ పాలన పాటించి, సక్రమంగా విధులు నిర్వహించి, రైతులకు అందుబాటులో ఉండాలి








వాంకిడి జూలై 28 (తెలంగాణ పత్రిక):-వాంకిడి మండల కేంద్రం లోని పశు వైద్యశాల (వెటర్నరీ) వైద్యుడు మరియు ఇతర సిబ్బంది సమయాయనికి రాకుండా, విధులకు సక్రమంగా హాజరు కాకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఉదయం 11 గంటలు అయినా ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయానికి వైద్యశాలకు రావడం లేదని,వచ్చిన వైద్యశాలను తెరచి ఉంచి, ఎక్కడో బయట తిరుగుతున్నారుమళ్ళీ మధ్యాహ్నం ఒంటిగంట కాక ముందే వైద్యశాలను బంద్ చేసి, వెళ్ళిపోతున్నారు. ప్రతి రోజు ఇలానే చేస్తున్నారని మండలానికి చెందిన రైతులు,పాడి పశువుల యజమానులు,ఇంట్లో కుక్కలను పోషించే మరియు కోళ్ళ పెంపకం చేసే యజమానులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పశువులకు వర్షాకాలం లో వచ్చే వివిధ రకాల వ్యాధులకు చికిత్స కోసం రైతులు పశువులను , కుక్కలకు మరియు కోళ్ళకు టీకాలు ,సూదులు వేయడానికి దవాఖానకు తీసుకొని వస్తే సారు కాని అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది కాని ఎప్పుడు అందుబాటులో ఉండరని, 1 గంట నుంచి రెండు గంటల వరకు వేచి చూసి ఇంటికి తీసుకొని వెళ్తున్నాం మళ్ళీ మధ్యాహ్నం 2 గంటలకు వచ్చి చూస్తే వైద్యశాల భవనం కు తాళం వేసి ఉంటుందని రైతులు వాపోయారు.దానితో ప్రైవేట్ వైద్యుడిని ఇంటికి పిలిపించి డబ్బులిచ్చి పశువులకు వైద్యం చేస్తున్నాము అని,ఇక్కడ పశు వైద్యశాల ఉండి ఏ రైతుకు లాభం లేదని వైద్యశాల సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైద్యశాల ఆవరణ పరి శుభ్రంగా లేదని మొత్తం నీళ్ళతో నిండి ఉంటుందని, కనీసం నిలబడటానికి కూడా స్థలం లేదని ,ఆవరణ మొత్తం ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు,గడ్డి పెరిగిన, సారు పట్టించు కోవడం లేదని ,ఆవరణలో నిలువ అయినా నీళ్ళను కూడా బయటకు తీసే చర్యలు తీసుకోవడం లేదు.విచిత్రం ఏమిటంటే మేము (రైతులు) ఇప్పటి వరకు వైద్యుడిని చూడలేదని,సారు ఎలా ఉంటారో కూడా తెలియదని రైతులు తెలిపారు.ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి సదురు వైద్యుడు మరియు సిబ్బంది సక్రమంగా విధులకు హాజరయ్యి సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సంబధిత జిల్లా అధికారులను రైతులు కోరు కుంటాన్నారు.

## నాగుల పంచమి,ప్రకృతి పరిరక్షణ లో వాటి పాత్ర అమోఘం

■ లెక్చరర్ ఉమాశేషారావు



కామారెడ్డి , జూలై 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ప్రకృతి లోని పరమార్థం నాగులపంచమి భారతీయ సంస్కృతిలో ముఖ్యంగాహైంద వసంస్కృతిలోచరాచరసృష్టిలో ని ప్రతి జీవి తన మునగడ అస్తిత్వం కోసం ప్రయత్నిస్తా యి. పర్యావరణ సమతుల్య త లో విషపు జంతువులు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. నాగుల పంచమి అనేది జులై ఆగస్టు నెలలో వచ్చే శ్రావణమాసంలోని శుక్ల పంచమి రోజు వస్తుంది. నాగు ల పంచమి పండుగ భక్తి ,వంశ పరిరక్షణ, పర్యావరణం పట్ల కృతజ్ఞత వంటి అనేక భావాల తో నిండి ఉంది. నాగపంచమి రోజు స్త్రీలు ప్రత్యేకంగా తయా రై ఆవు పాలు జొన్న పేలాలు శనిగలు తమకు సమీపంలోని పుట్టవద్దకువెళ్లిపోసినాగమయ్య నా పాలు నాగమయ్య నీ పాలు నాగమయ్య మా అంద రి పాలు అంటూ మమ్ములను రక్షించు పొరపాటున కూడా కాటేయకు అంటూ ప్రార్థిస్తారు.కొందరు మట్టితోనే పుట్ట తయారు చేసుకొని పూజలునిర్వహించుకుంటారు.కొన్ని కుటుంబాలలో పాలతో కళ్ళు కడిగే సంప్రదాయం ఉంది. ఆరోజు స్త్రీలు ఉపవా సం ఉండి ఉపవాస నుండి ప్రత్యేకనోములుకూడాచేసుకుం టారు. నాగుల్ని పూజించే పండగ భారతదేశంలోని చా లా ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా జరుపుకుంటారు .సర్ప దోష నివారణ కోసం సంతానం కోసం ఈ పండుగ చేసుకుంటారు. కుళక కర్ణుడు రావు కేతు దోషాలు కుజదోషం వంటి దోషాలు, జాతక సమస్యల నివారణకు ఈ దినం శుభ దినం గా భావిస్తారు శ్రీకృష్ణుడు కలియ మర్దన చేసిన కథను గుర్తు చేస్తూ ఆయన విజయా నికి సోపానంగా కూడా జరుపు తారు. శేషనాగుని వాసుకుని పూజించడం ద్వారా విష్ణువు శివుడి వంటి దేవతల అనుగ్ర హం లభిస్తుందని నమ్మకం ప్రకృతి పరిరక్షించే సందేశం వ్యవసాయంలో పంటలను నాశనం చేసే క్రిములు కీటకాల ను ఎలుకలనుతినివ్యవసాయ దారునికి మేలుచేస్తాయి.సర్పా లు మనుషులు జంతువులు సమంగాజీవించాలని క్రూరత్వం వదిలి సర్పాలను దయతో చూడాలని ఈ పం డుగ బోధిస్తుంది.ఇంకో విష యం పాములు పాలులీమ్ తగావు, పంచామృతలతో మాత్రమేపూజాచేయండి.మన మూఢభక్తి మూగ జీవలకు ఇబ్బంది కలగకూడదు.ప్రతి పండుగ పర్మమార్ధం సర్వేజనో సుఖినోభావంతు

## మాట్లాడుతున్న ఎం బాబురావు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మోటపోతుల బాబురావు



(తెలంగాణ పత్రిక జులై 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని వైరా లో ఇటీవల టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ ఈనెల 24న జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుని జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తాను గత 23 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పని చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం బలోపేతం లో తమదైన పాత్ర పోషించి సంఘం కార్యక్రమాలలో సభ్యతాలు గాని, మహాసభ కార్యక్రమం లో గాని తమదైన పాత్ర పోషించి జిల్లా మహాసభల జయప్రదంలో కన్వీనర్ గా వ్యవహరించి సంఘం యొక్క రాష్ట్ర జిల్లా నాయకత్వం యొక్కసహాయ సహకారాలతో ఈనాడు ఉపాధ్యక్షుడిగా అవకాశం రావడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.తమపై నమ్మకంతో ఇంతటి అవకాశాన్ని కల్పించినటువంటి అధినాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని చెప్పారు.రానున్న కాలంలో సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానని తమపై నమ్మకంతో ఎంతటి అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, టి యు డబ్లూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు లకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని బాబురావు చెప్పారు.

## సూచీలకు భారీ నష్టాలు.. 570 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్..




విదేశీ మదుపర్లు అమ్మకాలకు పాల్పడుతుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపించాయి. గత శుక్రవారం విదేశీ మదుపర్లు 1976 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించడం నెగిటివ్‌గా మారింది. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ ఆలస్యం అవుతుండడం కూడా మదుపర్లను కలవరపెడుతోంది. అలాగే పలు కంపెనీలు వెలువరిస్తున్న త్రైమాసిక ఫలితాల నిరాశజనకంగా ఉండడంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. గత శుక్రవారం ముగింపు (81, 463)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఉదయం కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో సెన్సెక్స్ కోలుకోలేదు. చివరకు సెన్సెక్స్ 572 పాయింట్ల నష్టంతో 80, 891 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నడిచింది. చివరకు 156 పాయింట్ల నష్టంతో 24, 680 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో లారస్ ల్యాబ్స్, ఎంఫసిస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, శ్రీరామ్ ఫైనాన్స్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు లాభాలు ఆర్జించాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, లోథా డెవలపర్స్, ఎస్బీఐ కార్డ్, సీడీఎస్ఎల్, గోద్రేజ్ ప్రాపర్టీస్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 490 పాయింట్లు నష్టపోయింది.